తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
www.aksharavijetha.com / epaper.aksharavijetha.com



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి : 06 సంచిక : 220 మంగళవారం 20-07-2026 ఎడిటర్ :డా.బి. అనిల్ కుమార్ పేజిలు : 12 వెల : 6/-




# లక్ష ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

2

- మొదటి విడతలో లక్ష ఇళ్ల మంజూరు
- మంత్రుల సమక్షంలో ప్రారంభం
- ఆన్‌లైన్ దరఖాస్తులకు అవకాశం
- మహిళల పేరిట ఇళ్ల పట్టాలు

**విజేత,హైదరాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్ నగర పరిధిలో ఇల్లు లేని పేద కుటుంబాలకు మొదటి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం శ్రీకారం చుట్టింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌తో పాటు హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. పేదలకు గృహ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా హైదరాబాద్ వంటి మహానగరంలో ప్రభుత్వ భూములపై పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చారిత్రక నిర్ణయమని తెలిపారు. అర్హులైన నిరుపేద

# ఆయిల్ ఫామ్ సాగుతో స్థిర ఆదాయం



- కొణిజర్లలో రూ.300 కోట్ల పరిశ్రమ ప్రారంభం
- రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై పిలుపు
- కొణిజర్ల నుంచే విత్తనాల ఉత్పత్తి లక్ష్యం
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ఊతం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2

**విజేత,ఖమ్మం ప్రతినిధి :** ఆయిల్‌పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంటగా మారిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో

# సిద్ధమైన తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు

- వాహనాలను పరిశీలించిన చంద్రబాబు
- మాతా-శిశు రవాణాకు ప్రాధాన్యం
- భద్రతా సౌకర్యాలపై సమీక్ష
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సేవలు



2

**విజేత,అమరావతి ప్రతినిధి :** రాష్ట్రంలో మాతా-శిశు సంక్షేమ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా సిద్ధం చేసిన 500 నూతన తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సౌకర్యం అందించేందుకు రూపొందించిన ఈ వాహనాల ఏర్పాట్లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. తల్లులు, శిశువుల అవసరాలకు అనుగుణంగా వాహనాల్లో చేసిన మార్పులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించేలా రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను పరిశీలించి ఆమోదం తెలిపారు. సేవలు ప్రజలకు సులభంగా చేరేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, వారి నవజాత శిశువులు, సహాయకులను ఉచితంగా వారి ఇళ్లకు సురక్షితంగా చేర్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. అధిక రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణులను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రులకు తరలించేందుకు

# పార్లమెంట్ ముట్టడి ఉద్రిక్తత

- జంతర్‌మంతర్ నుంచి ర్యాలీ
- ఆందోళన కారులను అడ్డుకున్న పోలీసులు
- టియర్ గ్యాస్, లాఠీచార్జ్ పలువురికి గాయాలు, అరెస్టులు



2

**విజేత,న్యూఢిల్లీ ప్రతినిధి :** నీట్-యూజీ పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన "చలో పార్లమెంట్" కార్యక్రమం సోమవారం ఢిల్లీలో ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వైపు భారీ ర్యాలీగా బయలుదేరిన ఆందోళనకారులను పోలీసులు పలుచోట్ల అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలోని రైసినా రోడ్డులో నిరసనకారులను భద్రతా బలగాలు నిలువరించాయి. బారికేడ్లను తొలగించి ముందుకు వెళ్లేందుకు కొందరు ప్రయత్నించగా, వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. అనంతరం పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు అదనపు బలగాలను మోహరించారు.ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా సమీపంలోనూ ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించినట్లు అధికారులు తెలిపారు. సంసద్ మార్గ్ పోలీస్ స్టేషన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి నిరసనకారులను ముందుకు కదలకుండా నిలిపివేశారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో ప్రాంతంలో

## ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి రూ.90.85 లక్షల చేయూత

- ఉద్యోగుల చేయూత పథకం ద్వారా సాయం
- మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా చెక్కు
- దివంగత డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక భరోసా



2

**విజేత,హైదరాబాద్ ప్రతినిధి :** నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబ సభ్యులకు ఆర్టీసీ ఉద్యోగుల చేయూత కార్యక్రమం ద్వారా రూ.90,85,500 విలువైన చెక్కును రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్టీసీ ఉద్యోగుల పరస్పర సహకారంతో అమలవుతున్న చేయూత కార్యక్రమం ద్వారా మృత ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉద్యోగి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా

# హైడ్రోజన్ రైలుతో కొత్త చరిత్ర

2



- దేశానికి గ్రీన్ టెక్నాలజీలో మైలురాయి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం
- పర్యావరణహిత రవాణాకు కొత్త దిశ
- సుస్థిర అభివృద్ధికి భారత్ కట్టుబాటు

**విజేత, అమరావతి ప్రతినిధి :** దేశంలో తొలి గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత రైలు ప్రారంభం

# కొలెస్ట్రాల్ ముప్పు

- ఐసీఎంఆర్ అధ్యయనంలో ఆందోళనకర వివరాలు
- పది మందిలో తొమ్మిది మందికి రక్తంలో కొవ్వు సమస్య
- యువతలోనే పెరుగుతున్న గుండెజబ్బుల ప్రమాదం

2

**విజేత,డెస్క్ ప్రతినిధి :** దేశంలో రక్తంలో కొవ్వు పదార్థాల అసమతుల్యత సమస్య ఆందోళనకర స్థాయికి చేరుకుందని భారత వైద్య పరిశోధనా మండలి నిర్వహించిన జాతీయస్థాయి అధ్యయనం వెల్లడించింది. దేశంలోని ప్రతి పది మంది వయోజనుల్లో దాదాపు తొమ్మిది మంది రక్తంలో కొవ్వు పదార్థాల అసాధారణ స్థాయిలతో బాధపడుతున్నట్లు అధ్యయనం తేల్చింది. ఈ పరిస్థితి గుండెజబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధులకు ప్రధాన కారణంగా మారే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా జీవనశైలిలో వస్తున్న మార్పులు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం ఈ సమస్య పెరగడానికి ప్రధాన కారణాలుగా

# ఆయిల్‌పామ్ సాగుతో స్థిర ఆదాయం

మొదటిపేజీ తరువాయి కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రైతులు అధిక ఆదాయం వచ్చే పంటల సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ, పాలేరు, వైరా జలాశయాల ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ రైతుల ఆదాయాన్ని మరింత పెంచే పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగు రైతులకు మంచి అవకాశంగా నిలుస్తుందని చెప్పారు.వాతావరణ ప్రతికూల పరిస్థితులు, కరవు వంటి పరిస్థితుల్లో కూడా ఆయిల్‌పామ్ రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.45 వేల వరకు సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దీర్ఘకాలిక లాభాలు పొందాలని సూచించారు. దేశానికి ప్రతి సంవత్సరం సుమారు 25 లక్షల మెట్రిక్ టన్నుల పామాయిల్ అవసరమవుతుండగా, దేశీయ ఉత్పత్తి సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందని భట్టి విక్రమార్క చెప్పారు. దీంతో దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందని, దేశంలోనే ఉత్పత్తి పెరిగితే విదేశీ మారక ద్రవ్యం ఆదా కావడంతో పాటు రైతులకు కూడా భారీ ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. దేశంలో సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతం కేవలం 15 లక్షల ఎకరాల్లో



మాత్రమే సాగు జరుగుతోందని వివరించారు.కొణిజర్లలో ఏర్పాటు చేసిన సమీకృత పరిశ్రమ ద్వారా పరిశోధన, విత్తనాల అభివృద్ధి, నర్సరీలు, విత్తన తోటలు, మిల్లింగ్, శుద్ధి కేంద్రాలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇప్పటి వరకు మలేసియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఆయిల్‌పామ్ విత్తనాల స్థానంలో భవిష్యత్తులో కొణిజర్ల నుంచే దేశవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పరిశ్రమతో ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఆధారిత అనుబంధ పరిశ్రమలు ఏర్పడి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమకు అవసరమైన రహదారి సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులపై రైతులు దృష్టి సారించినప్పుడే రైతు నిజమైన ఆర్థికాభివృద్ధి సాధిస్తాడని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సిద్ధమైన తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు

మొదటిపేజీ తరువాయి కూడా ఈ వాహనాలను వినియోగించనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 500 ఎస్‌యూవీ, ఎంయూవీ వాహనాల ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సేవల ద్వారా ప్రతి ఏడాది సుమారు 2.75 లక్షల మంది బాలింతలు లబ్ధి పొందనున్నట్లు అధికారులు వెల్లడించారు. మాతా-శిశు మరణాలను తగ్గించడం, అత్యవసర వైద్య సేవలను వేగంగా అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.వాహనాల్లో వెనుక సీట్లకు సైతం సీటు బెల్టులు, బాలింతలు సులభంగా ఎక్కి దిగేందుకు ఫుట్‌రెస్ట్, శీతలీకరణ సౌకర్యం, ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానం చేసి, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వాహనాలపై అధికారిక గుర్తులు అమర్చి త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.




# లక్ష ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి కుటుంబాలకు దశల వారీగా ఇళ్లను అందజేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తామని వెల్లడించారు.హైదరాబాద్ నగరాభివృద్ధి పరిధిలోని ఇల్లు లేని పేదలకు మొదటి విడతగా లక్ష ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున అల్పాదాయ వర్గాల కుటుంబాలకు ఇళ్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టి వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహిస్తామని, ఎలాంటి సిఫార్సులు లేదా పైరవీలకు అవకాశం ఉండదని మంత్రులు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర వివరాలతో రూపొందించిన సమాచార పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ప్రతి అర్హ కుటుంబానికి పారదర్శకంగా ఇళ్లు అందేలా ప్రత్యేక వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఇంటి పట్టాలను మహిళల పేరిటే జారీ చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల మహిళలకు సొంతింటిపై హక్కు కలగడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఈ నిర్ణయం కీలకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పేరు సూచిస్తూ నిర్వహించిన సామాజిక మాధ్యమాల పోటీలో విజేతగా నిలిచిన నల్గొండ జిల్లాకు చెందిన కొండా నాగరాజుకు రూ.1 లక్ష నగదు ప్రోత్సాహకాన్ని మంత్రులు సంయుక్తంగా అందజేశారు. రాష్ట్రంలో ఇప్పటికే తొలి విడతగా మంజూరైన 4.50 లక్షల ఇళ్లతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో 2.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్ల మంజూరుతో మొత్తం 8 లక్షలకు పైగా పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కార్యక్రమంలో వెల్లడించారు.





# పార్లమెంట్ ముట్టడి ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి కూడా భారీ భద్రత ఏర్పాటు చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో కొన్ని ప్రాంతాల్లో పోలీసులు లాఠీచార్జ్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనల్లో పలువురు ఆందోళనకారులు, కొంతమంది పోలీసు సిబ్బంది గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడిన వారికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించారు.పార్లమెంట్ స్ట్రీట్ ప్రాంతంలో వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకోవడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు. ఘటనల అనంతరం సుమారు 15 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం, గాయపడిన వారి సంఖ్యకు సంబంధించిన పూర్తి అధికారిక వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉండగా, శాంతియుతంగా నిరసన కొనసాగించాలని సీజేపీ నాయకత్వం తమ కార్యకర్తలకు పిలుపునిచ్చింది.

## ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి రూ.90.85 లక్షల చేయూత

మొదటిపేజీ తరువాయి అండగా నిలవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.దివంగత కోలా శంకర్ సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఆర్టీసీ కుటుంబంలో భాగమైన ప్రతి ఉద్యోగి సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉంటుందని, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యత, పరస్పర సహకారానికి చేయూత కార్యక్రమం నిదర్శనమని మంత్రి అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మృత ఉద్యోగుల కుటుంబాలకు ధైర్యాన్ని, భరోసాను అందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి. సజ్జనార్ నాగిరెడ్డి, కార్యనిర్వాహక సంచాలకులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దివంగత ఉద్యోగి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను మరింత బలోపేతం చేస్తామని అధికారులు తెలిపారు.

# హైడ్రోజన్ రైలుతో కొత్త చరిత్ర

మొదటిపేజీ తరువాయి కావడం భారత్ సుస్థిర అభివృద్ధి దిశగా సాధించిన చారిత్రాత్మక విజయమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ, విజ్ఞాన సాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం పర్యావరణహిత రవాణా వ్యవస్థ వైపు మరో కీలక అడుగు వేసిందని ఆయన తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచే ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, అత్యంత పొడవైన బ్రాడ్‌గేజ్ హైడ్రోజన్ రైలు సముదాయాల్లో ఒకటిగా నిలిచిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వినియోగ సమయంలో కేవలం నీటి ఆవిరి మాత్రమే విడుదల చేసే ఈ సాంకేతికత పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు.గత పదేళ్లలో భారతీయ రైల్వేలు విద్యుదీకరణ, వందే భారత్ రైళ్లు, ఆధునిక రైల్వే స్టేషన్లు, ప్రత్యేక సరకు రవాణా మార్గాలు, స్వదేశీ భద్రతా వ్యవస్థలు వంటి అనేక రంగాల్లో విశేష పురోగతి సాధించాయని తెలిపారు. ఇప్పుడు హైడ్రోజన్ ఆధారిత రైలు ప్రారంభంతో సుస్థిర రైల్వే రవాణాలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం రవాణా రంగంలో సాధించిన విజయం మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక ఆవిష్కరణలు కలిసికట్టుగా ముందుకు సాగగలవని నిరూపించిన ఘట్టమని పవన్ కల్యాణ్ అన్నారు. స్వచ్ఛమైన ఇంధన వినియోగం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించే దిశగా ఇది కీలక అడుగని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా స్వచ్ఛ ఇంధనం, సహజ వనరుల పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి దోహదపడే సాంకేతికతలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. భవిష్యత్ తరాలకు పర్యావరణహిత అభివృద్ధిని అందించేందుకు అన్ని విధాలా కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే శాఖ, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, భారతీయ రైల్వేలు, పరిశోధన సంస్థలు, ఈ ప్రాజెక్టు అమలులో భాగమైన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. గ్రీన్ టెక్నాలజీ ద్వారా స్వచ్ఛమైన పర్యావరణం, బలమైన భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# దేశంలో పెరుగుతున్న కొలెస్ట్రాల్ ముప్పు



మొదటిపేజీ తరువాయి పేర్కొన్నారు.భారత వైద్య పరిశోధనా మండలి -- ఇండియా మధుమేహ అధ్యయనం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరిశోధనలో దేశవ్యాప్తంగా 23, 665 మంది నుంచి నమూనాలు సేకరించి విశ్లేషించారు. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ లేదా ట్రైగ్లిజరైడ్లు అధికంగా ఉండటం, మంచి కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటాన్ని రక్తంలో కొవ్వు పదార్థాల అసమతుల్యతగా గుర్తిస్తారు. ఈ పరిస్థితి మొదట్లో ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా, కాల క్రమంలో గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుందని నిపుణులు పేర్కొన్నారు.ఈ సమస్య దేశవ్యాప్తంగా సాధారణ ఆరోగ్య సమస్యగా మారుతోందని అధ్యయనం స్పష్టం చేసింది.పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఈ సమస్య ఎక్కువగా ఉంటుందనే అభిప్రాయాన్ని తాజా అధ్యయనం తప్పుబట్టింది. పట్టణాల్లో దాదాపు 89 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతుండగా, గ్రామీణ ప్రాంతాల్లో కూడా 86.5 శాతం మందిలో ఇదే పరిస్థితి కనిపించినట్లు వెల్లడించింది.అంటే జీవనశైలి, ప్రాంతం అనే తేడా లేకుండా ఈ సమస్య దేశమంతటా విస్తరిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆహారపు అలవాట్లు మారడం, శారీరక శ్రమ తగ్గిపోవడం వంటి అంశాలు ఇందుకు కారణమవుతున్నాయని విశ్లేషించారు. లింగాల వారీగా పరిశీలిస్తే పురుషుల కంటే మహిళల్లోనే ఈ సమస్య తీవ్రత అధికంగా ఉన్నట్లు అధ్యయనం వెల్లడించింది. మహిళల్లో 91.1 శాతం మంది, పురుషుల్లో 83.5 శాతం మంది రక్తంలో కొవ్వు పదార్థాల అసాధారణ స్థాయిలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అలాగే దేశ జనాభాలో 66.8 శాతం మందికి మంచి కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం అత్యంత సాధారణ సమస్యగా తేలింది. మంచి కొలెస్ట్రాల్ శరీరాన్ని గుండెజబ్బుల నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అది తక్కువగా ఉండటం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం మరింత పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.ఈ అధ్య యనంలో అత్యంత ఆందోళన కలిగించిన అంశం యువతలోనే ఈ సమస్య ఎక్కువగా కనిపించడం. ఇతర దేశాల్లో యాభై నుంచి అరవై ఏళ్ల వయసులో ఎక్కువగా కనిపించే కొలెస్ట్రాల్ సమస్యలు, భారతదేశంలో మాత్రం ముప్పై నుంచి నలభై ఏళ్ల వయసులోనే గరిష్ఠ స్థాయికి చేరుతున్నట్లు గుర్తించారు. అంతే కాకుండా మధుమేహం,అధిక రక్త పోటు, ఊబకాయం లేని ఆరోగ్యవంతులుగా భావించే వారిలో కూడా దాదాపు 40 శాతం మందికి రక్తంలో కొవ్వు పదార్థాల అసాధారణ స్థాయిలు ఉన్నట్లు తేలింది. బయటకు ఆరోగ్యంగా కనిపించినంత మాత్రాన గుండె జబ్బుల ప్రమాదం ఉండదని భావించరాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా చిన్న వయసు నుంచే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తంలో కొవ్వు పదార్థాల స్థాయిలను పరీక్షించుకోవాలని అధ్యయనం సూచించింది. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచడం, పొగాకు, మద్యానికి దూరంగా ఉండడం ద్వారా ఈ సమస్యను చాలా వరకు నివారించవచ్చని వైద్య నిపుణులు తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# బీజేపీ నాయకుల అరెస్టు

### పోలీసుల తీరుపై మండిపడ్డ నాయకులు




**విజేత ఏర్గట్ల :** ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసం వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏర్గట్ల మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఇంటి ముట్టడికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా బీజేపీ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మాజీ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలో ఉన్నారని పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం సరైన పద్ధతి కాదన్నారు. చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ ఘటనలో బీజేపీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు గుండ విట్టల్, జక్కం వంశీ, పద్కంటి నరసారెడ్డి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. అరెస్టులకు నిరసనగా బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇటువంటి చర్యలను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు అధికారులను కోరారు.

# విలేకరులపై దాడిని ఖండిస్తూ అఖిలపక్ష నాయకుల ధర్నా

### విలేకరులకు సంగీభావంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు



**విజేత కృష్ణ :** కృష్ణ నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయాన్ని కవర్ చేయడానికి వెళ్లిన విలేకరులపై ఇసుక మాఫియా దాడి చేసిన ఘటనను ఖండిస్తూ అఖిలపక్ష నాయకులు అంతర్జాతీయ రహదారి పై భారీ ధర్నా నిర్వహించారు బీజేపీ, బీఆర్ఎస్, సిపియం సిపిఐ ఇతర పార్టీల నాయకులు, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో గుడెబాల్లూరు టైరోడ్ వద్ద నిరసన చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, అక్రమ ఇసుక తరలింపును అరికట్టాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ప్రజల కోసం నిజాలు బయటపెట్టే విలేకరులపై దాడులు చేయడం దారుణం. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విలేకరులకు పూర్తి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు పోలీసులు స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నాలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు కోసం మహంకాళి నగర్ కాలనీవాసుల ఆందోళన

### రెండు నెలలలో పనులు పూర్తి చేస్తాం... కౌన్సిలర్ అమీనా బేగం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** మున్సిపాలిటీ పరిధిలోని మహంకాళి నగర్ 6వ వార్డులో సీసీ రోడ్డు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే రాళ్లు తేలిన రోడ్డుపై మంచినీటి పైపులైన్లు వేయడంతో నడవడానికి కూడా కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో పిల్లలు, వృద్ధులు రోడ్డుపై నడవాలంటే కింద పడిపోతామనే భయంతో ఉంటున్నామని తెలిపారు. ఇళ్లకు సరుకులు, లగేజీ తీసుకురావడం కూడా దుర్భరంగా మారిందని వాపోయారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మాజీ మైనారిటీ అధ్యక్షులు ఎండి.ఫరీద్ మాట్లాడుతూ.. గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు. ప్రభుత్వం తమ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సీసీ రోడ్డు వేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై 6వ వార్డు కౌన్సిలర్ ఎం.డి.అమీనా బేగం ఈ విషయంపై స్పందిస్తూ... 6వ వార్డులో సీసీ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, దశలవారీగా ఒక్కొక్క రోడ్డు వేస్తున్నామని తెలిపారు. 2 నెలలలో మహంకాళి నగర్ ఈ వీధి రోడ్డును కూడ నూతన సీసీ రోడ్డు వేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన కరీంనగర్ మేయర్



**విజేత కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ 20 డివిజన్ బేడ బుడిగ జంగాల కాలనీలో రూ. 70 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులను సోమవారం కమిషనర్ ప్రపోలు దేశాయి తో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు అనంతరం ఆయన స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ కాలంలో తాగునీటి సమస్య ఉందని భగీరథ ద్వారా నల్ల నీళ్లు సరఫరా చేయాలని డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ మేయర్ ను కోరారు.

# లైంగిక వేధింపుల ఆరోపణలు



### ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం








**విజేత రాజేంద్రనగర్ :** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది.తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన లైంగిక వేధింపుల ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైన సంగతి తెలిసిందే...దీంతో తీవ్ర మనోవేదనకు గురైన ఉదయ్ కృష్ణారెడ్డి మోతీనగర్‌లోని బంధువుల ఇంట్లో శానిటైజర్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో ఎస్సార్ నగర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. కర్ణాటకకు చెందిన 30 ఏళ్ల మహిళా ఐపీఎస్ అధికారిణి శివరాంపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి కూడా ఇక్కడే శిక్షణలో ఉన్నారు. ఈ ఏడాది జూన్ 23 నుంచి ఉదయ్ తన వాట్సప్ నంబర్‌కు అసభ్యకర సందేశాలు పంపుతూ వేధింపులకు గురిచేస్తున్నాడని బాధితురాలు ఆరోపించారు. గౌరవానికి భంగం కలిగించేలా స్నేహితుల ముందు మాట్లాడటంతో పాటు వేరే వారితో వివాహేతర సంబంధం అంటగట్టి ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలు అందించిన వివరాల ప్రకారం.. ఉదయ్ కృష్ణారెడ్డి బలవంతంగా ఆమె మొబైల్ ఫోన్ లాక్కొని వ్యక్తిగత సందేశాలు చూశారని, ఈ నెల 8న గదిలోకి లాక్కెళ్లి బెదిరించి ఫోన్ పాస్‌వర్డ్ సేకరించారని తెలిపింది. జూలై 9న రాత్రి జుట్టు పట్టుకుని గదిలోకి తీసుకెళ్లి గొంతు పిసికి, మెడపై కత్తి పెట్టి భయభ్రాంతులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాకుండా.. జూలై 10న అసభ్యకరంగా ప్రవర్తించి వ్యక్తిగత వీడియోలను చిత్రీకరించి ఆ వీడియోలు తన భర్తకు పంపి బెదిరింపులకు పాల్పడినట్లు సదరు మహిళా అధికారిణి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ వద్ద పెరుగుతూ కూరగాయలు అమ్మిన ఆయన..2013లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. 2018లో ఒక సీఐ అవమానించడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టుదలతో ఐదో ప్రయత్నంలో 360వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ సాధించారు. అయితే, శిక్షణ సమయంలో తోటివారిని ఇబ్బంది పెట్టడం, వాట్సప్ గ్రూపుల ద్వారా తప్పుడు ప్రచారాలు చేయడం వంటివి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఐపీఎస్ హోదాపై అనిశ్చితి నెలకొన్న తరుణంలోనే ఆయన ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. కానిస్టేబుల్ స్థాయి నుంచి సివిల్ సర్వీసెస్‌లో సత్తా చాటి ఐపీఎస్‌గా ఎంపికైన ఉదయ్ కృష్ణారెడ్డి లైంగిక ఆరోపణలు ఎదుర్కొని ప్రాణాపాయ స్థితికి చేరుకోవడం పోలీస్ వర్గాల్లోనూ, సాధారణ ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

# గుమ్లాపూర్ లో నూతన పంచాయితీ భవనం ప్రారంభం

### గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**విజేత,చొప్పదండి:** చొప్పదండిమండలంగుమ్లాపూర్ గ్రామంలోనిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యంప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది.గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడూ పల్లెల ప్రగతి పైనే ఉంటుంది" అని తెలిపారు.ఆదర్శ గ్రామాలుగా తీర్చిద్దుతాం, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గుమ్లాపూర్ గ్రామంలో ప్రారంభించిన కాలువల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే గుమ్లాపూర్, కాట్నపల్లి,సాంబయ్యపల్లె, మల్లన్నపల్లె గ్రామాల ప్రజల చిరకాలవాంఛనెరవేరబోతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,కోలపురి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ పాలక వర్గం,చొప్పదండి మున్సిపల్ పాలక వర్గం,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, గ్రామ నాయకులుమండల లక్ష్మయ్య,గణపతి రెడ్డి, మండల మునిందర్,లింగాల శంకర్,మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముంబై మిల్లు కార్మికుల కలలు నెరవేరేనా?

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఇళ్ల కేటాయింపులు
రిటైర్‌మెంట్ బెనిఫిట్ల కోసం కార్మికుల నిరీక్షణ
మరణించిన కార్మికుల వారసులకు కూడా
న్యాయం జరగని పరిస్థితి
లాటరీ పేరుతో
కొనసాగుతున్న జాప్యంపై ఆవేదన
తరాలుగా ప్రభుత్వాలు మారిన మారని
కార్మికుల తలరాతలు
రిటైర్మెంట్ ప్రయోజనాల
కోసం ఏళ్లుగా తెలుగు వారి పోరాటం
బతుకుదెరువు కోసం వలస వెళ్లి ఏళ్లుగా చాకిరి
చేసినా స్పందించని మిల్లు
యాజమాన్యాలు, మహారాష్ట్ర ప్రభుత్వం
రాష్ట్రం నుండి లక్షల్లో వలస పోయి పనిచేసిన
కుటుంబాలు ప్రస్తుతం దైన్య స్థితిలో సొంత
రాష్ట్రం వచ్చి ప్రయోజనాలకోసం ఎదురు చూపు
అర్ధాంతరంగా మిల్లులు మూత
మూతపడడంతో కొందరు, రిటైర్మెంట్ తర్వాత
ప్రయోజనాలు దక్కక మరికొందరి



### కుటుంబాలు రోడ్డున పడ్డ వైనం

### ప్రభుత్వం, మిల్లు యాజమాన్యాలు స్పందించాలని డిమాండ్




**విజేత ప్రతినిధి, బాల్కొండ నియోజకవర్గం :** ముంబైలోని వివిధ వస్త్ర మిల్లుల్లో దశాబ్దాల పాటు సేవలందించిన తెలుగు కార్మికులు ప్రస్తుతం తీవ్ర అనిశ్చితి, ఆవేదన మధ్య జీవనం సాగిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేసి రిటైర్ అయినప్పటికీ, వారికి హామీ ఇచ్చిన ఇళ్ల కేటాయింపులు, రిటైర్‌మెంట్‌కు సంబంధించిన ప్రయోజనాలు ఇప్పటికీ పూర్తిగా అందకపోవడం పట్ల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిల్లు కార్మికుల కోసం నిర్మించాల్సిన గృహాల విషయంలో దాఖలు చేసిన దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోయాయని బాధితులు చెబుతున్నారు. కొందరు కార్మికులు రిటైర్ అయి నలభై సంవత్సరాలు దాటినా, ఇప్పటికీ తమకు ఇల్లు లేదా ఇతర ప్రయోజనాలు అందుతాయనే ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, యాజమాన్యాలు మారినా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదని వాపోతున్నారు. ఇప్పటికే పలువురు కార్మికులు వృద్ధాప్యంతో లేదా అనారోగ్య కారణాలతో మరణించగా, ప్రస్తుతం వారి కుటుంబ సభ్యులు, వారసులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగ కాలంలో చేసిన సేవలకు గుర్తింపుగా రావాల్సిన ప్రయోజనాలు అందకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల కేటాయింపుల విషయంలో లాటరీ విధానం అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, అది కూడా సంవత్సరాల తరబడి సాగుతుండటంతో చాలామంది కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపిస్తున్నారు. విడతల వారీగా కొంతమందికి మాత్రమే లాభం చేకూరగా, వేలాది మంది ఇంకా నిరీక్షణలోనే మిగిలిపోయారు. అదేవిధంగా కొన్ని మిల్లులు మూతపడటంతో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆశించిన భద్రత లేకపోవడంతో అనేక కుటుంబాలు జీవనోపాధి కోసం పోరాడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత మిల్లు యాజమాన్యాలు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఇళ్ల కేటాయింపులు, రిటైర్‌మెంట్ బెనిఫిట్ల సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘాలు, బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న కార్మికుల కష్టాలకు ముగింపు పలికి, వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రజావాణిలో అధికారుల ఆలస్యం ప్రజల నిరీక్షణ







**విజేత కరీంనగర్ ప్రతినిధి :** ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు కరీంనగర్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల ఆలస్యం కనిపించింది ఉదయం 11 గంటల అవుతున్న పలువురు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఫిర్యాదులతో వేచి ఉండాల్సి వస్తుంది. కలెక్టర్ పాల్గొనే కార్యక్రమానికి అధికారులు సమయపాలన పాటించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# 8 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాను



**విజేత కరీంనగర్ ప్రతినిది :** ఎనిమిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగిన పెన్షన్ మంజూరు చేయడం లేదని కరీంనగర్ శివాజీ నగర్ కు చెందిన బుధారపు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఆయన మీడియా ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారు తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని కుటుంబ పోషణ భారంగా మారిందని అధికారులు కనికరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కలెక్టర్ పెన్షన్ మంజూరు చేయాలని వేడుకున్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక



# ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం







## ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష

## పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ – సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విస్తృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని, ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవడంలోనూ వారు సమర్ధులేనని అన్నారు. ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు. ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా, దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు. నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, టి.లక్ష్మీకాంత్ రావు, పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, వెక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి.



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో అంబేద్కర్ నగర్ కాలనీలో గత అనేక సంవత్సరాలుగా ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే కాలే యాదయ్య దృష్టికి తీసుకువచ్చారు,ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రజల ఇబ్బందులపై సమగ్రంగా చర్చించారు. ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే చొరవతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 19 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటికే 10 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. మిగిలిన 9 ట్రాన్స్‌ఫార్మర్ల పనులను కూడా అత్యంత త్వరలో పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే కి తెలిపారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు లేకుండా ప్రతి వార్డులో అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజల భద్రత, సౌకర్యాల కోసం ప్రభుత్వం తరపున అన్ని విధాలా కృషి చేస్తాం అని తెలిపారు.స్థానిక ప్రజలు తమ సమస్యను పరిష్కరించే దిశగా చొరవ తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు, పనుల వేగవంతానికి కృషి చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్,మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్, బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్లు మధ్యల శ్రీనివాస్, మంగలి కళ్యాణి యాదగిరి, కృష్ణా నాయక్, అధికారులు ఎడి , ఏఈ , మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా,మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, జంగన్నోళ్ల హరికృష్ణ,చాకలి శ్రీనివాస్,నాయకులు మధ్యల చింటూ, అత్తిలి రవీందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పొట్ట దయాకర్, సుశాంత్, లియాకత్, వడ్ల శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ఘన సన్మానం





**విజేత, సత్తుపల్లి:** కల్లూరు పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్‌లో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, అంబేద్కర్ నగర్ జిల్లా అధికారి జినుగు మరియన్న, మహబూబాబాద్ జిల్లా హార్టికల్చర్ అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీపీఆర్వో శీలం శ్రీనివాసరావు, విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ ఎస్.కే. ఇస్మాయిల్, కల్లూరు మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, రిటైర్డ్ లెక్చరర్ ఉబ్బన నాగరాజు, స్ఫూర్తి ఫౌండేషన్ లబ్ధిదారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చింతలపూడి కృష్ణ, ఉబ్బన వేణుబాబు, ఎస్.కే. ముజీమ్, మర్రెలు వెంకటేశ్వరరావు, ఇందూరి దేవేందర్, దామల దయాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ మాట్లాడుతూ, పిల్లల ఉన్నత విద్య కోసం తల్లిదండ్రులు తమ కష్టసుఖాలను పక్కనపెట్టి జీవితాంతం త్యాగం చేస్తున్నారని అన్నారు. వారి ఋణాన్ని ఏ జన్మలోనూ తీర్చలేమని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా ఉన్నత విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగాల్లో స్థిరపడి వారి ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. దీపం చీకట్లను పారద్రోలినట్లే విద్యార్థులు సమాజానికి వెలుగునిచ్చే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబం తమ పిల్లలను స్వయంగా ఉన్నత విద్య చదివించే స్థాయికి చేరుకోవాలని, ఎన్జీవోల అవసరం లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చివరగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పుష్పగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## పద్మజంగయ్య వార్డు 7 వార్డు సభ్యులు





**విజేత చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం జలగూడ గ్రామంలో వార్డు 7 వార్డు సభ్యులు పద్మజంగయ్య ఆధ్వర్యంలో స్కూల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది వార్డు సభ్యులు పద్మజంగయ్య ఈసందర్భంగా మాట్లాడుతూ శిబిరంలో కార్పోరేట్ స్థాయిలో వైద్య పరీక్షలు ఉంటాయని . వేలు ఖర్చు చేసుకునే వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుంది. అనుభవజ్ఞులై వైద్యులు శిబిరంలో కంటి పరీక్షలు చేసారు పుష్పగిరి కోర్డినేటర్ త్రివేణి, శివ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తిస్తే అనేక వ్యాధులను నివారించవచ్చని అన్నారు . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా మారుతయాని .ఆస్పత్రులకు వెళ్లలేని వారికి వారి ప్రాంతంలోనే నిపుణులైన కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స, ఆరోగ్య సలహాలు అందించడం జరిగిందని తెలిపారు ఈకార్యక్రమంలో 7 వార్డు సభ్యులు కె రామకృష్ణ, టీ జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులు అందజేసిన చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్









**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామంలో జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్ గొల్లగూడెం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మొత్తం ఐదు జట్లు హోరాహోరీగా తలపడిన ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన షౌకత్ టీం సభ్యులకు రూ. 15,000 నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన నరేందర్ టీం సభ్యులకు రూ. 10,000 ద్వితీయ బహుమతిని సీఐ భూపాల్ శ్రీధర్ అందజేసి అభినందించారు.

# పీవీ నరసింహారావు ఎక్స్ లెన్సీఅవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి





**విజేత, ఇబ్రహీంపట్నం :-** పీవీ నరసింహారావు ఎక్స్ లెన్సీఅవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి భారతరత్న ఇండియా పూర్వ ప్రధాని డాక్టర్ పివి.నరసింహారావు 105వ జయంతి సందర్భంగా నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి, పోచారం గ్రామానికి చెందిన బండి శ్రీరాములు ఆదివారం సాయంత్రం కళానిలయం సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డును పలువురు ప్రముఖులచే అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అదేవిధంగా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు చేయూతనిస్తూ వారికి పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందజేయడంతో పాటు పేద విద్యార్థులకు తమ వంతు ఎల్లవేళలా సహాయక సహకారాలు ఉంటాయన్నారు. తమను అవార్డుకు ఎంపిక చేసిన కళానిలయం సేవా సంస్థ ఫౌండర్ సురేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నీటిని ఆదా చేసే ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి





**విజేత వేములవాడ :** మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ మున్సిపల్ కౌన్సిలర్లు వాసాల లావణ్య శ్రీనివాస్ కాస శ్రీనివాస్ ఆధ్వర్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి 5వ మరియు 6వ వార్డులను సందర్శించి వ్యవసాయ సంఘం రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వ్యవసాయ పంటలపై ముఖ్యంగా వరి మొక్కలపై ఎల్నినో ప్రభావం గురించి వివరించారు వరి పంటను తగ్గించి, మెట్ట పంటలు వేయమని సలహా ఇవ్వడం జరిగింది పెసలు మినుములు, కందులు వంటి పప్పుధాన్యాలు వేయమనీ సలహా ఇవ్వడం జరిగింది మండల వ్యవసాయ కార్యాలయంలో కంది విత్తనాలు లభిస్తాయి ఎవరైనా కావాలనుకుంటే అత్యవసరంగా విత్తనం తీసుకోండి అని తెలిపారు ఒక ఎకరం వరి పంటకు అవసరమైన నీరు, 5 ఎకరాల రాగులు, జొన్నలు, సజ్జలు, పెసరపప్పు, మినుములు మరియు కందిపప్పు పంటలకు ఉపయోగపడుతుంది. అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ ఏఈఓ దీపిక, మున్సిపల్ కౌన్సిలర్లు వాసాల లావణ్య శ్రీనివాస్ మరియు కాస శ్రీనివాస్ గ్రామ రైతులు తదితరులు మొదలైనవారు పాల్గొన్నారు





# కట్ట రాంపూర్ సి హెచ్ సి ని పరిశీలించిన డిప్యూటీ మేయర్



**విజేత కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ నగరంలోని కట్టరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ యాదగిరి సునీల్ రావు సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు సిగ్నల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండి తక్షణ చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు ప్రభుత్వ ఆసుపత్రులపై న్నాడుప్రజలు విశ్వాసాన్ని నిలబెట్టేలా నాణ్యమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో రాజకీయాలు ఎమ్మెల్యే



**విజేత కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వకుండా అర్హులైన పేదలకు ఇవ్వాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు వినతి పత్రం అందించారు గతంలో ఆరెపల్లి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఇచ్చిన హామీ కోల్పోయిన మేరకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపట్టాలని స్పష్టం చేశారు.

# గిరిజన విద్యార్థులకు అదనపువీజను హాస్టల్ ఏర్పాటు చేయాలి



**విజేత కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో గిరిజన విద్యార్థుల కోసం ఆధారంగా ఒక బాలుర ఒక బాలికల పిఎంసి హెచ్ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కాఫీ కోటి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు ప్రస్తుతం ఉన్న రెండు హాస్టల్లో 600 మందికి అవకాశం ఉండటంతో వెయ్యికి పైగా విద్యార్థులు ప్రైవేట్ హాస్పిటల్లో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు

# వాల్టా చట్టానికి గ్రహణం..! సిద్దారం గ్రామంలో అనుమతులు లేకుండానే బోర్లు?

## ఒకే విద్యుత్ సర్వీస్ వైర్ తో బహుళ బోర్ మోటార్లకు కనెక్షన్లు?





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామంలో సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే పలుచోట్ల బోర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో ఒకే ప్రాంతంలో పక్కపక్కనే నాలుగు రిగ్‌ల ద్వారా బోర్లు వేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. బోర్లకు అవసరమైన అనుమతులు లేకుండానే విద్యుత్ సర్వీస్‌లు ఎలా మంజూరు అవుతున్నాయనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఒకే విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌పై నాలుగు మోటార్లు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉండగా, ఇది విద్యుత్ నిబంధనలకు విరుద్ధమని స్థానికులు పేర్కొంటున్నారు. అనుమతులు లేకుండా బోర్లు వేయడం, విద్యుత్ కనెక్షన్లలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై రెవెన్యూ, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని రైతులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విద్యుత్ కనెక్షన్లు, అక్రమ సర్వీస్‌లను తొలగించి రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే బోర్లకు అవసరమైన అనుమతులు రెవెన్యూ కార్యాలయంలో ఏ అధికారి ద్వారా మంజూరవుతున్నాయనే అంశంపైనా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇంటింటికి కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ సర్వే





**విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూకిరాల మధువంశీకృష్ణ గ్రామంలోని పలు బూతులను సందర్శించి ఇన్చార్జిల పనితీరు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఎల్ వోలు ఇంటింటికి నిర్వహిస్తున్న సర్వే పారాల సేకరణ ప్రజలకు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. బూత్ ఇన్చార్జిలతో మాట్లాడి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు. ప్రతి బూత్ ఇన్చార్జి అంకితభావంతో బాధ్యతలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. 142వ బూత్ బి ఎల్ ఓ గా గణపురం జిపిఓ సమ్మయ్య, 141 వ బూత్ బి ఎల్ ఓ ఆలూరి కోమల, ఇంటింటి సర్వేలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు పసునూటి శంకర్, శనిగరపు రాజేందర్ పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖలో రైతులకు అందుబాటులో వివిధ సబ్సిడీ పథకాలు

## ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరిక.





**విజేత, ఇబ్రహీంపట్నం :**-ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, టీజీ ఎమ్ఐపి పథకాల క్రింద రైతులకు వివిధ రకాల సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని ఇబ్రహీంపట్నం డివిజన్ ఉద్యాన శాఖ అధికారి నవీన తెలిపారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో అందుబాటులో ఉన్న సబ్సిడీలు.

1. పండ్ల తోటలు:- డ్రాగన్ ఫ్రూట్, అంజీర, అవకాడో, మామిడి, పపాయ వంటి పండ్ల తోటలు ఏర్పాటు చేసుకున్న రైతులకు సబ్సిడీ అందుబాటులో ఉంది.
2. హైబ్రిడ్ కూరగాయల నారు :- సి.ఓ.ఈ. జీడిమెట్లలో టమాటా, మిరప, వంకాయ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ నారు అందుబాటులో ఉంది. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకుంటే 30 నుంచి 45 రోజుల్లో నారును తయారు చేసి అందజేస్తారు.
3. పూల తోటలు :- బంతి, చామంతి, కనకాంబరం, గులాబీ వంటి పూల తోటలు వేసుకున్న రైతులకు ఎకరానికి రూ. 8,000/- సబ్సిడీ ఇవ్వబడుతుంది.
4. ప్లాస్టిక్ మల్చింగ్ :- పంటలకు ప్లాస్టిక్ మల్చింగ్ వేసుకున్న రైతులకు ఎకరానికి రూ. 8,000/- సబ్సిడీ లభిస్తుంది.
5. ఉద్యాన యాంత్రికరణ : మినీ ట్రాక్టర్లు, స్ప్రేయర్లు వంటి పరికరాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయి.
6. కూరగాయల సపోర్ట్ సిస్టం : ట్రెల్లిస్ పద్ధతిలో కూరగాయల సాగు చేసుకునే రైతులకు సబ్సిడీ అందజేయబడుతుంది.
7. ఫార్మ్ పాండ్ / నీటి కుంటలు :- ఒక నీటి కుంటకు రూ. 90,000/- సబ్సిడీ ఇవ్వబడుతుంది. నీటి కుంట పరిమాణం 20 మీటర్ల వెడల్పు, 20 మీటర్ల పొడవు, 3 మీటర్ల లోతు ఉండాలి.

**2. ఇతర పథకాలు :**

1. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన :- కూరగాయల పందిరి సాగుకు సబ్సిడీ అందుబాటులో ఉంది.
2. టీజీ ఎమ్ఐపి పథకం :- డ్రిప్ సిస్టం, స్ప్రింక్లర్లు, రెయిన్ గన్లు సబ్సిడీపై లభిస్తాయి.

ఈ పథకాల ద్వారా లబ్ధి పొందాలనుకునే ఆసక్తి గల రైతులు సంబంధిత ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు. సంప్రదించవలసిన అధికారులు ఇబ్రహీంపట్నం డివిజన్ ఉద్యాన శాఖ అధికారి నవీన - 8977714219, అబ్దుల్లాపూర్మెట్, ఇబ్రహీంపట్నం, మంచాల్ మండలం హెచ్.ఈ.ఓ నగేష్ - 9000067324, యాచారం, మాడుగుల మండలం - హెచ్.ఈ.ఓ సీతారాం - 8790254331.

# దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారి నుండి రక్షణ కల్పించాలి

## పొలానికి వెళ్లే దారిని పునరుద్ధరించాలి

## జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన

## బాధితురాలు గొల్ల అంతమ్మ





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** సివిల్ కోర్టులో కేసు నడుస్తుండగానే, మా వ్యవసాయ భూమిలో ఉన్న చెట్లను నరకమని, పొలానికి దారి లేకుండా గుంతలు తవ్వి, మమ్మల్ని ప్రాణభయానికి గురిచేస్తున్న పక్క పొలం వాళ్ళ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు గొల్ల అంతమ్మ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, వికారాబాద్ మండలం, పుల్మద్ది గ్రామంలో నాకు, నా కుమారునికి కలిపి సర్వే నంబర్ 327లో 1 ఎకరా 06 గుంటల వ్యవసాయ భూమి ఉందనీ అన్నారు. ఈ భూమిపై మాకు సంపూర్ణ హక్కులు ఆధీనం కలిగి ఉన్నామనీ ,ఈ భూమిలో మా కుటుంబ జీవనోపాధికి ఆధారమైన ఒక పెద్ద మామిడి చెట్టు, చింత చెట్టు ఉన్నాయనీ అన్నారు.మా పక్క పొలం వాళ్ళు గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం సరిహద్దు కొలతల విషయంలో కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం సదరు వివాదంపై సివిల్ కోర్టులో 36/2022 అనే సివిల్ కేసు విచారణలో ఉందనీ అన్నారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, చట్టాన్ని లెక్కచేయకుండా మా పక్క పొలం వాళ్ళు గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం నిత్యం నన్ను మహిళా అని చూడకుండా నా కుమారుడి పై తీవ్ర స్థాయిలో దౌర్జన్యానికి దిగుతు, బూతులు తిడుతున్నారు.చట్టబద్ధమైన కోర్టు విచారణ నడుస్తుండగా ఇలాంటి దౌర్జన్యాలకు మా భూమిలో ఉన్న మామిడి చింత చెట్లను బలవంతంగా నరికివేయాలని బెదిరిస్తున్నారనీ అన్నారు.మేము పొలానికి వెళ్లకుండా అడ్డుకుంటూ దారి లేకుండా అక్రమంగా గుంతలు తవ్వి తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నారు. తమరు ఈ విషయమై తక్షణమే స్పందించి మా భూమిలోని చెట్లకు, మా ప్రాణాలకు రక్షణ కల్పించి, పొలానికి వెళ్లే దారిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోగలరని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

## అక్రమ పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిన అధికారులను విధుల నుంచి తొలగించాలి...

## గొండ్వన సంక్షేమ.పరిషత్ నాయకులు..





**విజేత వెంకటాపురం :** వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని కాపాడాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,సోమవారం ప్రజావాణిలో రెవిన్యూ డివిజన్ అధికారి కె.కృష్ణవేణి కి వినతి పత్రము అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వెంకటాపురం మండలంలో కొందరు గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి దర్జాగా పట్టాలు పాస్ పుస్తకాలు పొందినారని,వాటి పై మండల అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.ఆ భూమికిసంబంధించిన ఆధారాలు లేకుండానే అప్పటి రెవిన్యూ అధికారులు అక్రమ పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేశారని అన్నారు.1970 నుండి 2015 వరకు ఆ భూమి ప్రభుత్వ భూమిగా రెవిన్యూ రికార్డులో ఉందని,ఆ తర్వాత ప్రభుత్వ భూములను పట్టా పాస్ పుస్తకాలు ఎలా చేస్తారని తెలిపారు.1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ పట్టాలు పొందిన వారి పై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని అన్నారు. అన్యాక్రాంతమైన భూముల పై ప్రత్యేక కమిటీ నియమించి, సమగ్ర సర్వే నిర్వహించి అక్రమ పట్టాలనురద్దు చేయాలనీ కోరారు.గతంలో ప్రభుత్వ భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిన అధికారిని విచారణ చేసి వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# భవన నిర్మాణ రంగంలో ఇన్సూరెన్స్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల దుర్వినియోగం

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు





**పటాన్ చెరు: విజేత :** భవన నిర్మాణ రంగంలో ఇన్సూరెన్స్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ఆరోపించారు. సోమవారం ఇస్నాపూర్ భవన నిర్మాణ రంగ కార్మికుల అడ్డా వద్ద కార్మికులతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇస్నాపూర్, పటాన్ చెరు, బీరంగూడ, గడ్డపోతారం, సంగారెడ్డిలలో భవన నిర్మాణ రంగంలో ప్రతిరోజు వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నట్లు, రోజురోజుకు నిర్మాణరంగం బాగా అభివృద్ధి అవుతుందని, నిర్మాణరంగ కార్మికులకు అమలు చేయవలసిన సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించి, ప్రైవేట్ సంస్థల జేబులు నింపుతున్నదని మండిపడ్డారు. 2009లో ఏర్పడిన భవన నిర్మాణరంగ వెల్ఫేర్ బోర్డులో 2026 వరకు రాష్ట్రంలో 28 లక్షల పైన బోర్డులో నమోదు చేసుకున్న కార్మికుల సంఖ్య ఉందన్నారు. ఇందులో ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకున్న వారి సంఖ్య 16 లక్షలు ఉన్నప్పటికీ వీరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం వెల్ఫేర్ బోర్డులో 54,000 మంది అప్లై చేసుకున్నారని వాటన్నిటిని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఇస్నాపూర్, పటాన్ చెరు, బీరంగూడ, గడ్డపోతారం ప్రాంతాలలో ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం అప్లై చేసుకున్న వారందరికీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని అడ్డా కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వమే తగినన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, హెల్త్ కార్డులు ఇవ్వాలని, అడ్డా కేంద్రాలలో మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులు గత 30 - 35 సంవత్సరాలుగా ఇస్నాపూర్, చిట్కుల్, పాశమైలారం తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అద్దె ఇండ్లలో నివసిస్తూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ప్రతి నెల 6 వేల రూపాయల నుంచి ఎనిమిది వేల రూపాయల అద్దె చెల్లిస్తున్నారని, అందుకోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిట్కుల్, బచ్చు గూడెం చౌరస్తా, కర్ధనూర్ చౌరస్తాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి, ప్రస్తుతం అసంపూర్తిగానే నిర్మాణం మిగిలిపోయాయన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేయటంతోపాటు,భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు వెంకన్న, కృష్ణ, పెంటయ్య, బాల్ రాజ్ , సాయిలు, అబ్రహం,మధుసూదన్, విట్టల్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఆశా వర్కర్ మమతతో కలిసి ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి మెడిసిన్ ఏసిన గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, ప్రైమరీ స్కూల్ సమస్యలను తెలుసుకున్నారు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చాలా తక్కువగా ఉన్నారని విద్యార్థి సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు ప్రయత్నించాలని తెలిపారు , స్కూల్లో బాత్రూమ్స్ వాటర్ కిచెన్ సరిగా లేదని తెలిపారు, దీనికి సంబంధించిన డిపార్ట్మెంట్ తో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో . విలేజ్ సెక్రటరీ వేణు,ఆశా వర్కర్ మమత, ఉపాధ్యాయులు, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# నిజామాబాద్‌లో ఘనంగా తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికేషన్ కార్యక్రమం







**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తైక్వాండో బ్లాక్ బెల్ట్ (కుక్కివోన్) సర్టిఫికేషన్ పంపిణీ కార్యక్రమం నగరంలోని ఎన్ఆర్ఐ కాలనీలో థైక్వాండో మార్షియల్ ఆర్ట్స్ అకాడమి ఇండియా ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సౌదీ అరేబియాలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ హెడ్ కోచ్ అబ్దుల్ రెహమాన్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎగ్జామినర్ అబ్దుల్ సత్తార్ లు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా రియాజ్ మాలిక్, ఆలియా బేగంల ప్రదర్శనలు విద్యార్థులు అద్భుతమైన తైక్వాండో ప్రదర్శనలు చేసి తమ సాంకేతిక నైపుణ్యం, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంను ప్రదర్శించారు. మొత్తం 63 మంది విద్యార్థిని, విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అబ్దుల్ రహ్మాన్ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ క్రమశిక్షణ, గౌరవం,ఆత్మరక్షణ,శారీరక మానసిక అభివృద్ధి కి థైక్వాండో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యువతలో క్రమశిక్షణ, నిబద్ధత, మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందన్నారు. అబ్దుల్ ఫారూఖీ సేవలను ప్రశంసించారు. రియాజ్ మాలిక్ తల్లిదండ్రులకు విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అబ్దుల్ ఫారూఖీ మాట్లాడుతూ బ్లాక్ బెల్ట్ అంతం కాదు, అది నిజమైన అభ్యాసం ప్రారంభమని, విద్యార్థులు నిరంతరం అభ్యాసం కొనసాగించాలన్నారు. తల్లిదండ్రులు అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### సంచలనంగా వెలుగులోకి దేవాలయాల వరుస దొంగతనాల

# ముఠా ముగ్గురు అరెస్ట్ బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం

**విజేత, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితులు షేక్ జానీ అలియాస్ జానీ షరీఫ్ (37), తల్లాడ మండలం శివాలయం బజార్ నివాసి, పేరాల నరసింహారావు అలియాస్ బాబీ (30), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం జిల్లా ఎటపాక మండలం తుమ్మలనగర్ నివాసి, అలాగే వారికి సహకరించిన అర్వ ఉదయ్ కుమార్ (39), కొత్తగూడెం గౌతంపూర్ కాలనీ నివాసిగా పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 19 సాయంత్రం దొంగిలించిన బంగారం, వెండి వస్తువులను విక్రయించేందుకు కారు, మోటార్‌సైకిల్‌పై తిరువూరు వెళ్తుండగా సీతారామపురం గ్రీన్‌ఫీల్డ్ హైవే సమీపంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో విచారించగా నిందితుల వద్ద నుంచి క్రైమ్ ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ముగ్గురు నిందితులు పాత నేరస్తులేనని వెల్లడైంది. షేక్ జానీ, అర్వ ఉదయ్ కుమార్‌లపై లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌లో డెకాయిటీ కేసు ఉండగా, షేక్ జానీపై కొత్తగూడెం టూ టౌన్, పాల్వంచ, ఇల్లందు పోలీస్‌స్టేషన్లలో పలు చోరీ కేసులు నమోదయ్యాయి. పేరాల నరసింహారావుపై హైదరాబాద్ ఎల్బీనగర్‌తో పాటు ములకలపల్లి, నేలకొండపల్లి, గోకవరం పోలీస్‌స్టేషన్ల పరిధిలో దేవాలయాల దొంగతనాల కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.





**వీరు కలిసి చేసిన ప్రధాన చోరీలు:**

జూన్ 27, 2026: కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని హనుమాన్ ఆలయం నుంచి బంగారు బొట్టు దొంగిలించారు.

జూన్ 28, 2026: పెనుబల్లి మండలం ఉప్పల్‌చెలక గ్రామంలోని అక్కమ్మగుడి రామాలయం హుండీని పగులగొట్టి మూడు బంగారు సూత్రాలు అపహరించారు.

జూన్ 30,2026: తల్లాడ మండలం అంజనాపురం హనుమాన్ ఆలయం నుంచి ఒక వెండి కిరీటం, ఒక వెండి నేత్రం, ఒక వెండి తమలపాకుల హారం దొంగిలించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టగా, ఇతర జిల్లాల్లో నమోదైన దేవాలయ దొంగతనాల కేసులపై కూడా విచారణ కొనసాగుతోందని ఏసిపి వసుందర యాదవ్ తెలిపారు, దొంగతనాల ముఠాను చేదించడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందించారు.

# బిజెవైయం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా సంగ నరేష్ నియామకం



### చొప్పదండికి చెందిన యువ నేతకు పదవి

**విజేత,చొప్పదండి:** కరీంనగర్ జిల్లా భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షుడిగా చొప్పదండి పట్టణానికి చెందిన సంగ నరేష్ ను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సంగ నరేష్ గతంలో విద్యార్థి నాయకుడిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పనిచేశారు. అస్సాం రాష్ట్రంలో ఏబీవీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత భారతీయ జనతా పార్టీలో చేరి జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేశారు.ఆయన సేవలను గుర్తించి జిల్లా బీజేపీ నాయకత్వం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా నియమించింది.

**ధన్యవాదాలు తెలిపిన నరేష్**

తన నియామకానికి సహకరించిన నాయకులకు సంగ నరేష్ ధన్యవాదాలు తెలిపారు.కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుగంగాడి కృష్ణారెడ్డికి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ కి,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునిల్ రావు,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి,తాళ్లపెల్లి శ్రీను, బత్తుల లక్ష్మినారాయణతో పాటు రాష్ట్ర, జిల్లా బీజేపీ నాయకులకు,చొప్పదండి బీజేపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యువతను పార్టీలోకి తీసుకువచ్చి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని సంగ నరేష్ అన్నారు.

# జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులకు న్యాయం చేయాలని ధర్నా

### సంఘీభావం తెలిపిన సిఐటియు నాయకులు.

### న్యాయం చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం.

### గౌడ సంఘం అధ్యక్షుడు నీళ్ల సురేష్ గౌడ్.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల సర్కిల్ కొంగరకలాన్ గ్రామంలో గీత కార్మికుల జీవనాధారానికి సంబంధించిన వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలో విల్లాల నిర్మాణం కోసం ఏఆర్‌కే డెవలప్‌మెంట్ సంస్థ 120కు పైగా తాటి చెట్లను తొలగించిందని గీత కార్మికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా తాటి చెట్లను నేలకూల్చడం వల్ల తరతరాలుగా వాటిపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా గీత కార్మికులు ధర్నా నిర్వహించగా, సీఐటీయూ నాయకులు సంఘీభావం ప్రకటించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో బీజేపీ పార్టీ నాయకుడు కొత్త అశోక్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్లె గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ కొత్త యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల హరిదాస్ గౌడ్ పాల్గొని గీత కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తాటి చెట్లు గీత కార్మికులకు కేవలం చెట్లు మాత్రమే కాదని, అవే వారి జీవనాధారం, కుటుంబాల ఆర్థిక బలమని పేర్కొన్నారు. చెట్ల తొలగింపుతో అనేక కుటుంబాలు ఉపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గీత కార్మికుల హక్కులను పరిరక్షించే చర్యలు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గౌడ సంఘం కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని గీత కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.





# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలి

### బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర శివారులోని సారంగపూర్ లో గల డివిజన్ 13 లోని అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు, ఇందిరమ్మ గృహ పథకం ప్రయోజనాలతో పాటు ప్రభుత్వ భూమిని అధికారికంగా కేటాయించాలని?కోరుతూ జిల్లా కలెక్టర్ కు బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్ వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్బర్ మాట్లాడుతూ సారంగాపూర్ లోని సి.డబ్ల్యూ.సి గోడౌన్ సమీపంలోని సాగునీటి భూమి కాలువ సరిహద్దు వద్ద పేద ప్రజలతో 13వ డివిజన్ కార్పొరేటర్ ఇటీవల చేసిన ప్రభుత్వ భూమి ఆక్రమణ ప్రయత్నంపై విచారణ జరపాలని కోరారు. అర్హులైన భూమిలేని పేద కుటుంబాల నుండి దరఖాస్తులను స్వీకరించి ప్రభుత్వ భూమి అందించాలన్నారు. ప్రభుత్వ గృహ స్థల భూమిని ప్రభుత్వ నియమాలు అర్హత ప్రమాణాలకు కచ్చితంగా అనుగుణంగా గుర్తించి కేటాయించాలన్నారు.అర్హులైన లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను జారీ చేయాలని,అర్హులైన కేటాయింపుదారులకు మంజూరైన గృహ ఆర్థిక సహాయం/రుణంతో సహా ఇందిరమ్మ గృహ పథకం (ఇందిరమ్మ ఇల్లు) ప్రయోజనాలను విస్తరించాలన్నారు. కేటాయింపు ప్రక్రియలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతాన్ని నిర్ధారించాలి, తద్వారా అర్హులైన స్థానిక నివాసితులందరికీ సమాన అవకాశం లభిస్తుందన్నారు. న్యాయం, పారదర్శకత, నిజామాబాద్‌లోని పేద నిరాశ్రయ కుటుంబాల సంక్షేమం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సాయిబాబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలి దేపా భాస్కర్ రెడ్డి

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలోనీ శ్రీ సాయిబాబా ఆలయాన్ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి,సాయిబాబా స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.





**అనంతరం ఆయన మాట్లాడుతూ..**

నియోజకవర్గ ప్రజలందరూ బాబా ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని, కాలనీ సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూన్న గణేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్, తలాటి రమేష్ నేత, సుదర్శన్, రమేష్ గౌడ్, కాలిని వాసులు కృష్ణారావు, నాగేష్ నేత,రఘువీర్,ఎల్లారెడ్డి, వీరారెడ్డి, పురుషోత్తం,యాదయ్య, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పులిగుట్ట తండాలో ప్రమాదకర

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మార్పు





**విజేత, మాసాయిపేట :** చెట్ల తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పులిగుట్ట తండాలో చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్తంభాన్ని (కరెంట్ బుడ్డి) లైన్‌మన్ యాదగిరి సహకారంతో మార్చారు. ఈ సందర్భంగా పులిగుట్ట తండా రైతుల తరఫున గ్రామ సర్పంచ్ అంశీ మనోహర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని మార్చిన లైన్‌మన్ యాదగిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంశీ మనోహర్, భానోత్ శ్రీకాంత్, మాలోత్ భాస్కర్ , విట్టల్ నాయక్, మాలోత్ రవి, సురేష్, కేతావత్ జవి, లాలీ, జామల్లి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆగస్టు 19న పటాన్చెరు యాదవ

# సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు విజేత :** పటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని ఆగస్టు 19న ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మాజీ ప్రజా ప్రతినిధులు, యాదవ సంఘం ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పటాన్చెరు పట్టణంలోని యాదవుల కోసం ఆధునిక హంగులతో, పూర్తి సౌకర్యాలతో కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ఆగస్టు 19న కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఈ కృష్ణవేణి, యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### మూసీ వద్ద కింద పడిపోయిన

# జాతీయ జెండా పట్టించుకోని అధికారులు



**విజేత హైదరాబాద్ :** నాగోలు మూసీ వద్ద నిర్వహణ లోపంతో జాతీయ జెండా కింద పడిపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు.నాగోలు మూసి వద్ద ఏర్పాటు చేసినజాతీయ జెండా, నిర్వహణ లోపం కారణంగా చిరిగిపోయి కింద పడిపోయింది. సోమవారం రాత్రి కింద పడిపోయిన జాతీయ జెండా బుధవారం రాత్రి అక్కడ ఉన్న కింద స్థాయి సిబ్బంది తీసి వక్క పెట్టారు. జాతీయ జెండా నేలపై పడి ఉండటం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. స్వాతంత్ర్య చిహ్నమైన జాతీయ జెండా పట్ల అధికార యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు.నాగోలు మూసీ నదీ తీరాన ఏర్పాటు చేసిన జాతీయ జెండా స్తంభం వద్ద ఉన్న ఇనుప గొలుసులు (రోప్స్) తెగిపోవడంతో జెండా చిరిగిపోయి, నేలపై పడిపోయింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు ఎటువంటి మరమ్మతలు చేపట్టకుండా చేయకుండా వదిలేశారు.జాతీయ జెండా గౌరవానికి భంగం వాటిల్లకుండా, వెంటనే అక్కడ మరమ్మతులు చేపట్టాలని, కొత్త జెండాను గౌరవప్రదంగా ఆవిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. బాధ్య తారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, జాతీయ జెండా పట్ల తగిన గౌరవాన్ని ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### రోడ్డు గుంతల్లో వరి

# నాట్లు వేసి బీఆర్ఎస్ వినూత్న నిరసన!




**విజేత హైదరాబాద్ :** మేడ్చల్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో దెబ్బతిన్న రోడ్లపై వరి నాట్లు వేసి బీఆర్ఎస్ నాయకుల నిరసన. జీహెచ్ఎంసీలో విలీనం చేసినా మౌలిక వసతులు కల్పించలేదని ఆగ్రహం. మేడ్చల్లో వినూత్న నిరసన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వరి నాట్లు వేసి అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు మేడ్చల్ సర్కిల్ పరిధిలోని 297 డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో దెబ్బతిన్న రోడ్లు, గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు మేడ్చల్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జి హె ఎం సీ )లో విలీనం చేసినప్పటికీ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి, స్థానికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి ర్ స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం
21-07-2026



## ఆగస్టు 2న మహంకాళి బోనాల జాతర



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ సర్సిల్క్ ఎఫ్ కాలనీలోని శ్రీ మహంకాళి ఆలయంలో ఆగస్టు 2న నిర్వహించనున్న బోనాల జాతర ఏర్పాట్లపై సోమవారం ఆలయ కమిటీ సమావేశమైంది. కమిటీ అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ.. ఆలయం వద్ద, శోభాయాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరిశుభ్రత, తాగునీరు, ప్రసాదం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు.

## చొప్పదండి ప్యాక్స్ ఛైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

### 13 మందితో కొత్త నిర్వహణ కమిటీ నియామకం

### అవకతవకలపై ప్రభుత్వం చర్య



**విజేత,చొప్పదండి :** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది.పాత నిర్వహణ కమిటీని రద్దు చేస్తూ కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ని కొత్త తాత్కాలిక కమిటీకి ఛైర్మన్ గా నియమించింది. వ్యవసాయ,సహకార శాఖ శుక్రవారం ప్రభుత్వశీ జారీ చేసింది. ఈ ఉత్తర్వును వ్యవసాయ,సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ విడుదల చేశారు.సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.చొప్పదండి ప్యాక్స్ లో ఆడిట్ అభ్యంతరాలు సరిచేయకపోవడం,బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం,రుణగ్రహీతల జాబితా తయారు చేయకపోవడం, గోనె సంచుల లెక్కల్లో తేడాలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.ఇవి సహకార సంఘ సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని ప్రభుత్వం భావించింది.1964 తెలంగాణ సహకార సంఘాల చట్టం సెక్షన్ 32(7)(ఎ) ప్రకారం 6 నెలల కాలానికి లేదా ఎన్నికలు జరిగే వరకు ఈ కమిటీ సంఘ వ్యవహారాలు నిర్వహిస్తుంది.

**కొత్త కమిటీ సభ్యులు**

ప్రభుత్వం నియమించిన కొత్త కమిటీలోని సభ్యులు లింగంపల్లి దేవదాసు,గంకిడి కృష్ణారెడ్డి,చొక్కాల కనకయ్య,గండ్ల రాజయ్య,కుర్ర రాజయ్య,భక్తు లక్ష్మి,పెద్దిరెడ్డి గణపతి రెడ్డి,పూదారి సత్యం,మారు తిరుపతి రెడ్డి,తల్లపెల్లి పద్మ,కొట్టె చంద్రయ్య, నిజనాపురం చందు ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో చొప్పదండి ప్యాక్స్ లో కొత్త పాలనకు నాంది పలికింది. రైతు రుణాలు, ఎరువుల పంపిణీ, ఇతర సేవల్లో మెరుగుదల వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భూమి సమగ్ర సర్వేపై రైతులకు అవగాహన సదస్సు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం జగన్నాథ్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బోరిగాం (192 రెవెన్యూ విలేజ్)లో భూమి సమగ్ర సర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధుకర్, ఆరి గోపాల్, సర్వేయర్ మణిరాజు, జీపీఓ, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి లక్ష్మితో పాటు రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సులో రైతులు భూమి సమగ్ర సర్వేపై తమకు ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## మేడిపల్లి నక్కర్త ఇంకుడు గుంతల ప్రారంభోత్సవం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామంలో ఎస్.బి.ఎం నిధుల నుండి నూతనంగా మంజూరైనా ఇంకుడు గుంతలను గ్రామపంచాయతీ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. గ్రామం నుండి వచ్చే మురికి నీటి వల్ల చెరువులు కలుషితమై ముదిరాజ్ లకు జీవనోపాధికి సంబంధించి చేపల పెంపుదలకు ఇబ్బందిగా ఉంటుందని ఆ సంఘం తెలిపిన వెంటనే ఈ యొక్క సమస్యను ఎంపీడీవో కి తెలియజేసిన వెంటనే గ్రామానికి 4 ఇంకుడు గుంతలను మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా సాలి చెరువుకి దగ్గరగా సోమవారం రెండు ఇంకుడు గుంతలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీలత, ఉపసర్పంచ్ దేంది మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఆడాల శ్రీకాంత్, నల్లుల్ల మమత, ఎరుకల జ్యోతి, అండేకార్ అనిల్, మక్కపల్లి మహేష్, ఆలంపల్లి మహేష్, కలకొండ పద్మ, వంగూరి మనోహర, బూరె సురేందర్, వంగూరు జంగయ్య, ముచ్చర్ల ప్రకాష్, బీరప్ప బూరె కుమార్ లతో పాటు ఆ సంఘం పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాగజ్ నగర్లో జెన్కో ఉద్యోగులు నిరసన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ డివిజన్ కార్యాలయంలో సోమవారం జెన్కో వైటిపిపి కోల్ యాష్ ప్లాంట్ను ప్రైవేట్ కాంట్రాక్టర్కు అప్పగించేందుకు జారీ చేసిన టెండర్ నోటిఫికేషనన్ను వెంటనే రద్దు చేయాలని ఉద్యోగులు బ్లాక్ రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవర్ జాక్ జిల్లా ఛైర్మన్ వెంకటేశ్, కన్వీనర్ సతీశ్, డీఈ నాగరాజు, జెఏసి నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా బూడిద క్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్ ,భూక్య సుశీల రవీందర్ నాయక్, సర్పంచులు పుట్ట సాయిలు , సీత రాజు, మోతీరాం నాయక్, గుగులోతు బద్దు నాయక్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు, బిచ్చు నాయక్, రామోజీ నాయక్, గుంటి శ్రీశైలం, హరినాయక్, నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,సీత నారాయణ, ఎల్లేష్ ,సురేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రేషన్ డీలర్ల



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం ధర్మారం రేషన్ డీలర్ మాడోతు అనిత భర్త భగవాన్ నాయక్ కొద్ది రోజుల క్రితం మరణించడంతో వారి కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల కమిటీ తరపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు కందుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, పార్వతమ్మ ,యాదయ్య, తుర్కపల్లి మండల అధ్యక్షుడు కుక్కుటపు నవీన్ కుమార్,గౌరవ అధ్యక్షుడు కందుకూరి అమర్నాథ్, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు లింగస్వామి గౌడ్, నారాయణపురం మండల అధ్యక్షుడు దూడల భిక్షం గౌడ్, రేపల్లె సత్యనారాయణ, తుర్కపల్లి ఉపాధ్యక్షుడు ఎద్దు వీరస్వామి, సర్వం నాయక్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది మురళి ,కార్యవర్గ సభ్యులు తునికి రవీందర్ రెడ్డి, ఆదిమూలం సత్యనారాయణ, రవి, మచ్చ నరేష్ గౌడ్, చందా నాయక్, ఇస్మాయిల్ నాయక్, పుట్ట వెంకటేశం పాల్గొన్నారు

### బాధిత కుటుంబానికి టాటా ఏఐఏ

## రూ.4.5 కోట్ల బీమా క్లెయిమ్ అందజేత




**విజేత కరీంనగర్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్కు చెందిన పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.4.5 కోట్ల భారీ బీమా పరిహారం అందజేసింది. శ్రీకాంత్ తల్లి, నామినీ అయిన పొన్నం విజయకు సంస్థ క్లస్టర్ హెడ్ వి. వినోద్, ఇతర ప్రతినిధులు గురువారం ఈ చెక్కును పంపిణీ చేశారు. కరీంనగర్ బ్రాంచ్ క్లస్టర్ హెడ్ వి. వినోద్, మేనేజర్ కే. వీరస్వామి మాట్లాడుతూ కరీంనగర్కు చెందిన పొన్నం శ్రీకాంత్ నవంబర్ 2024లో ఏటా రూ.70 వేల ప్రీమియంతో టాటా ఏఐఏ సంస్థలో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. డిసెంబర్ 2025లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించగా, సంస్థ వేగంగా స్పందించి క్లెయిమ్ ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబానికి చెక్కు అందజేసింది. జీవితంలో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా ఉండేందుకు టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా రక్షణ లభించే ఇలాంటి పాలసీలు ప్రతి కుటుంబానికి అవసరమని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బీమా రక్షణ కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారురాలు పొన్నం విజయ, క్లస్టర్ మేనేజర్ వి. వినోద్, బ్రాంచ్ మేనేజర్లు కే. వీరస్వామి, కే. ఆదర్శ్, బీఏఎంలు బి. చంద్రశేఖర్, వి. శ్రీకాంత్, ఆర్. నవీన్, ఆర్. విజయ్, సీనియర్ బ్రాంచ్ ఆపరేషన్స్ జే. మహేందర్, ట్రైనర్ డి. వెంకటేష్ వర్మ,మేనేజింగ్ పార్ట్నర్ కే. నరేందర్ రావు, బీఏ లీడర్ జి. మౌనిక-వెంకటేష్, ఏజెంట్ పి. రాకేష్, సీనియర్ బిజినెస్ అసోసియేట్ లీడర్లు పాల్గొన్నారు.

## బూడిద సాయి కీర్తన్ రెడ్డి జన్మదిన జ్ఞాపకార్థం అన్న వితరణ కార్యక్రమం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బూడిద రాంరెడ్డి తనయుడు బూడిద సాయి కీర్తన్ రెడ్డి జన్మదిన జ్ఞాపకార్థం సందర్భంగా గత మూడు రోజుల నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉప్పరిగూడ గ్రామం, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో, యాచారం మండల కేంద్రంలో, యాంజల్ మున్సిపాలిటీలో, అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది, అదేవిధంగా సోమవారం ఇబ్రహీంపట్నం ఓం చౌరస్తా వద్ద సాయి కీర్తన్ రెడ్డి జన్మదిన జ్ఞాపకార్థంగా సుమారు 5000 మందికి అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బూడిద నందా రెడ్డి, ఫౌండేషన్ ఛైర్మన్ బూడిద రామిరెడ్డి, కౌన్సిలర్లు గూడూరు రవి, కొండ్రుప్రవీణ్, సర్పంచులు శ్రీవేణినంద కుమార్, జోగు శంకరయ్య, శీను, జయచందర్ నాయక్, తుర్క యంజాల్ మాజీ కౌన్సిలర్ గుండ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిలుకల యాదగిరి, ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న వితరణ కార్యక్రమం విజయవంతం చేశారు.

## రిపోర్టర్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

### బీజేపీ రాష్ట్ర నాయకులు బి. కొండయ్య



**విజేత కృష్ణ :** కృష్ణ మండలంలో జరుగుతున్న అక్రమ ఊసుక దోపిడీని కవర్ చేయడానికి వెళ్లిన రిపోర్టర్లపై అధికార పార్టీ నాయకులు దాడి చేయడం అత్యంత దారుణం. ఈ ఘటనను బీజేపీ రాష్ట్ర నాయకులు బి. కొండయ్య తీవ్రంగా ఖండించారు అధికార పార్టీ అండదండలతో అక్రమ ఉస్కా రవాణా కొనసాగుతూ పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎందుకు మౌనంగా ఉన్నారు అని రిపోర్టర్లపై దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని, అక్రమ ఉస్కా మాఫియాపై ఉక్కుపాదం మోపాలని కృష్ణ పోలీస్ ఎస్ఐ అధికార పార్టీ నాయకులకు వాత్తసు పలుకుతున్నాడు అని పోలీస్ డ్రెస్ వదిలేసి కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవాలని ప్రజలు సమస్య లు వదిలేసి పోలీస్ స్టేటసన్ లోనే సెటిల్మెంట్లు చేస్తున్నాడు అని దాడి చేసిన వారిని కట్టినంగా శిక్షించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో బ్యాటరీ రాజు మజ్జిగ సురేష్ నల్లే నర్సప్ప మగనూరు అశోక్ గౌడ్ ముదుమాల్ రాఘవేంద్ర భారత్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని బహుకరించడం అభినందనీయం



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి జక్కుల యాదగిరి జ్ఞాపకార్థం మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కలమ్మ కుమారులు జక్కుల శ్రీశైలం, కొమరయ్య, వెంకటేశం లు 100 గజాల స్థలాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొత్త రాములు వారిని సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, గ్రామస్తులు జక్కుల కిష్టయ్య, పెద్ద గొల్ల లక్ష్మయ్య, కార్మికుల సత్యనారాయణ ,పాల సెంటర్ ఛైర్మన్ రాయన బోయిన వెంకటేష్, బుద్ధి శ్రీశైలం, సిరి గణేష్, బిక్షపతి, ఆలేటి ఆనంద్ ,ఆలేటి శ్రీశైలం, ఆవుల కృష్ణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు

## సేవ్య నాయక్ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని ఎన్డీ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సేవ్య నాయక్ కొంతకాలంగా పక్షవాతం (పారాలసిస్)తో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.సేవ్య నాయక్ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.అనారోగ్యం కారణంగా ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ధైర్యంగా ఉండాలని, మనోధైర్యంతో చికిత్స కొనసాగిస్తే త్వరలోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని భరోసా కల్పించారు.అదే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు అండగా ఉంటారని, అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. సేవ్య నాయక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, తూప్రాకుర్దు సర్పంచ్ రాజు గొల్లూరి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గణేష్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, ఏర్పుల శ్రీశైలం, నాగేందర్ నాయక్, రవి నాయక్, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు నడికుడి శివ, ఒగ్గు శంకర్, పుట్లగారి చందు, ప్రభు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్, శ్రీను, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంవద్ద 150 మంది భక్తులకు మరియు అన్నార్తులకు అన్నదానం





**విజేత వేములవాడ :** దాతల సహకారంతో అన్నార్తుల ఆకలి తీరుస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1927 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు పేదలకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాత లుగా చెక్కపల్లి వాస్తవ్యులు చిరంజీవులు చొప్పరి మహాన్విక్ చొప్పరి మహాన్సిత్ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న గారైన నరేందర్ మనీషా దంపతులు తాతయ్య నానమ్మ లక్ష్మి తిరుపతి వేములవాడ వాస్తవ్యులు గొంగళ్ల వంశీ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న గారైన నాగరాజు రజిత సోమవారం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొద్యాల వేణు సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# సరూర్‌నగర్ సభలో వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

**సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ యూత్ కాంగ్రెస్ ఆగ్రహం**

**యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సహించబోమని హెచ్చరిక**




**విజేత మహేశ్వరం :** సరూర్‌నగర్‌లో ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సభలో కొందరు విద్యార్థుల ముసుగులో పాల్గొన్న వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు, యువతను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన యూత్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి కల్పన, ఉద్యోగ నియామకాలు, విద్యా రంగ సంస్కరణలు, నియామక వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.వారి వివరాల ప్రకారం, డిసెంబర్-2023 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. ఒకే ఏడాదిలో 53,310 ఉద్యోగాలను భర్తీ చేసి తెలంగాణ చరిత్రలోనే కొత్త రికార్డు నమోదు చేసిందని, రెండేళ్లలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, గతంలో పెండింగ్‌లో ఉన్న 16,067 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేసిందని వివరించారు.అదే విధంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు టీఎస్‌పీఎస్సీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి యూపీఎస్సీ తరహాలో మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. యువత ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావడానికి వార్షిక జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టడం, వయోపరిమితి సడలింపు కల్పించడం, ఇప్పటికే 31,798 కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.విద్యారంగంలో మోడల్ స్కూళ్లు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా సంస్థల ఏర్పాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకత్వం యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు.పదేళ్ల పాలనలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు లక్షా అరవై వేల ఉద్యోగాలకే పరిమితమయ్యారని, టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనతో లక్షలాది నిరుద్యోగుల భవిష్యత్తు ఎందుకు దెబ్బతిన్నదని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేపడుతుండగా దానిని స్వాగతించకుండా విమర్శలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు.సరూర్‌నగర్ సభలో కొందరు వ్యక్తులు ప్రజాప్రతినిధులపై దాడులు చేసేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని, అలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను రెచ్చగొట్టడం, అసభ్యకర వ్యాఖ్యలను ప్రోత్సహించడం మానుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తూప్రాకుర్దు సర్పంచ్ రాజు గొల్లురి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గణేష్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, ఏర్పుల శ్రీశైలం, నాగేందర్ నాయక్, రవి నాయక్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నడికుడి శివ,ఒగ్గు శంకర్, పుట్లగారి చందు, ప్రభు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు, రాకేష్, శ్రీను, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**పెండ్యాలలో ప్రజాప్రతినిధుల పరామర్శ.. వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల సహాయం**





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పెండ్యాల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మంచానికే పరిమితమైన బాధిత కుటుంబానికి పెండ్యాల గ్రామ ప్రజాప్రతినిధులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన మంత్రి సువర్ణ భర్త, దివంగత మంత్రి యాదయ్య కుమారుడు బన్నీ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, కాలు విరగడంతో పాటు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రస్తుతం ఇంటి వద్దే చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న గ్రామ ప్రజాప్రతినిధులు బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రమాదం కారణంగా కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని భరోసా కల్పించారు. వైద్య ఖర్చులకు కొంత మేర ఉపశమనం కలిగించే ఉద్దేశంతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, ఆపదలో ఉన్న కుటుంబాలకు సమాజం అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైతే వారికి తోడుగా నిలిచేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. బాధితుడు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైతరం జగన్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మంత్రి అనసూయ--అంజయ్య, మాజీ సర్పంచ్ మంత్రి రాజయ్య, వార్డు సభ్యుడు మంత్రి నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంత్రి బాలరాజు, మంత్రి శ్రీనివాస్, ఎ. దేవేందర్, బి. రామచంద్రయ్య తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామస్థులు కూడా బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, మానవత్వంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

**తరగతులకు రోజూ హాజరుకావాలి**

**ప్రణాళిక ప్రకారం చదవాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**విజేత వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిఖ తనిఖీ విద్యార్థులు తరగతులకు రోజూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కిచెన్ లోకి వెళ్లి పరిసరాలు, మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధం చేశారా అని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు

**ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

విద్యార్థులు అందరూ రోజూ తరగతులకు హాజరు కావాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, గత ప్రశ్న పత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. రోజు తీరిక సమయంలో ఆటలు ఆడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినకముందు తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు.

# సమృద్ధి వర్షాల కోసం ఘనంగా వరుణ యాగం నిర్వహణ

**ది గ్రేన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**







**విజేత తాండూరు :** వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ దేవుడు కరుణించాలని కోరుకుంటూ.. సోమవారం తాండూరు పట్టణంలోని నెహ్రూ గంజ్ ఆవరణలో "ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో వైభవంగా వరుణ యాగం నిర్వహించారు. శివలింగానికి జలాభిషేకం,రుద్రాభిషేకం, పంచ సూక్తి సహిత హోమం, వరుణ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, ఎస్ఐఆర్ కన్వీనర్ కరణం పురుషోత్తంరావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి తదితరులు హాజరై శివునికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, తాండూరు మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సర్పంచ్ పాండురంగా రెడ్డి, కౌన్సిలర్లు నవీనా, సుప్రీతా, నాగలక్ష్మి, సురేష్ నాయక్, నాయకులు వరాల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ గౌడ్, కరుణాకర్ పటేల్, మహేశ్వర్ రెడ్డి, చందు ముదిరాజ్, చెన్నారెడ్డి, అనంతరెడ్డి, రమేష్ గౌడ్, భీమ్ రెడ్డి, తదితరులు కూడా యాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతంగానికి పంటలు సమృద్ధిగా పండాలని, వ్యాపారులు అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని, ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాపారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి..!

**తహశీల్దార్ శ్రీనివాసరావు**



**విజేత మామడ:** మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాలను తహశీల్దార్ శ్రీనివాసరావు సోమవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహశీల్దార్, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీవో రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

**ముఖ్యమంత్రి సహాయనిధి (C M R F) చెక్కులను పంపిణీ**







**విజేత వేములవాడ :** చందుర్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు రూ.12.59 లక్షలు చెక్కులు పంపిణీ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం లోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులను పంపిణీ చేశారు.చందుర్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు రూ.12.59 లక్షలు..మొత్తం 45 మంది లబ్ధిదారులకు రూ.12.59 లక్షల ఆర్థిక సహాయం అందించి, ఆపదలో ఉన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భరోసా కల్పించారు ఇచ్చట చందుర్తి మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ ముకుందారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు సర్పంచ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్యపల్లి లో మహిళ అదృశ్యం

**శనివారం రోజు నుండి చంద్రకళ ఆచూకీ కోసం గాలింపు.. కనిపిస్తే సమాచారం ఇవ్వండి**





**విజేత వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లి గ్రామానికి చెందిన సూర చంద్రకళ (37) అనే మహిళ జూలై 18న ఉదయం ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లతో పాటు వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన సమయంలో నీలం, ఆకుపచ్చ రంగుల చీర ధరించి ఉన్నట్లు భర్త సూర పర్శరాములు తెలిపారు. ఇట్టి విషయం వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ ఇవ్వడం జరిగింది ఎవరికైనా ఆమె ఆచూకీ తెలిసిన వారు 9121350728 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

# వేములవాడ రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు రూ.7,01,116 విరాళం అందజేత



**విజేత వేములవాడ :** వేములవాడ, జూలై 20: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్టుకు వేములవాడ సుభాష్‌నగర్‌కు చెందిన శ్రీ పసుల లక్ష్మీనారాయణ, శ్రీమతి జనాబాయి దంపతులు రూ.7,01,116 (ఏడు లక్షల ఒక వేయి నూట పదహారు రూపాయలు)లను భక్తిశ్రద్ధలతో విరాళంగా అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో విరాళాన్ని అందజేసిన అనంతరం, భక్తుడు పసుల లక్ష్మీనారాయణ స్వామివారి సేవలో భాగస్వామ్యం కావడం పట్ల భావోద్వేగానికి లోనై ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. అన్నదాన సేవకు విరాళం సమర్పించగలిగినందుకు స్వామివారి అనుగ్రహాన్ని స్మరించుకుంటూ తన భక్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతలకు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు, రాకేష్, రమాదేవి తదితర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేసిన దాతలను ఆలయ అధికారులు అభినందిస్తూ, వారి కుటుంబ సభ్యులకు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన.. ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు




**విజేత నల్లబెల్లి :** ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. భూగర్భ జలాల మట్టం తగ్గుతున్నందున అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటల సాగు చేపట్టాలని తెలిపారు. వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా కందులు, బొబ్బర్లు, చిరుధాన్యాలు, రాగులు, కొర్రలు, సజ్జలు, నూనెగింజల వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పంటల వారీగా నీటి అవసరాన్ని అంచనా వేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ మేరకు నాగరాజుపల్లి, కొండాపూర్, దస్తగిరిపల్లి, గుండ్లపహాడ్ గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిత బన్న, వ్యవసాయ విస్తరణాధికారులు విశ్వభాను, శివకుమార్, త్రివేణి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రూ.35 లక్షల మహిళా సంఘాల నిధులపై అక్రమాల ఆరోపణలు సమగ్ర విచారణకు డిమాండ్



**విజేత నల్లబెల్లి :** మండలం గుండ్లపూడి ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని 35 స్వయం సహాయక మహిళా సంఘాలకు సంబంధించిన సుమారు రూ.35 లక్షల నిధుల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని సంఘ సభ్యులు ఆరోపించారు. నిధులకు సంబంధించిన పూర్తి లెక్కలు ఇవ్వకుండా సి.ఏ. కొలువుల సతీష్ కాలయాపన చేస్తున్నారని మహిళలు ఆరోపించారు. జూలై 15లోగా అన్ని లెక్కలు అప్పగిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయలేదని తెలిపారు. లెక్కలు అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టార్జిత పొదుపు నిధుల విషయంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నిధుల వినియోగంపై ఒక్కో రూపాయికి లెక్క తేల్చి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యుల నుంచి నిధులను రికవరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంలో న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని మహిళా సంఘాల సభ్యులు స్పష్టం చేశారు.

## మార్కెట్ చేర్మెన్ ను కలిసిన వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు బి. వెంకటేష్

**విజేత, పరిగి:** పరిగి మార్కెట్ కమిటీ చేర్మెన్ పరుశురమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ సన్మానించారు.ఈ సందర్భంగా పలు సమస్యలు చేర్మెన్ దృష్టి కి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యో విదంగా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైదు పల్లి రాములు,జె. వెంకట్ ,దుమా , సోషల్ మీడియా కాన్వినర్ పరిగి చెందు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ సర్వే వివరాలపై సమీక్ష సమావేశం



**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో సోమవారం జిల్లా గ్రంథాలయ చెర్మన్ జి.అంజయ్య, ఎస్ఐఆర్ మండల కన్వీనర్ కేదార్నాథ్ పాటిల్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సవరణ సర్వే వివరాల నమోదుపై పంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.అంజయ్య మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ సర్వే వివరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆ వివరాలను అంతర్జాలంలో పొందుపరిచేందుకు సహాయం అందిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూపర్వైజర్ లకు,బిఎల్ ఏ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి సతీష్, సూపర్వైజర్ లు మహంకాళి,చరణ్, మాజీ సర్పంచ్ బాసిత్,సంగమేష్ పాటిల్,బిఎల్ ఏ లు షెట్కార్ సుభాష్,దుర్గేష్,సునీల్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు చేతుల మీదుగా శంకుస్థాపన..

### భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**విజేత నల్లబెల్లి :** మండలం రంగాపురం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్షకు శ్రీకారం చుడుతూ జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆలయ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తికావాలని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు మాట్లాడుతూ, "పెద్దమ్మ తల్లి ఆలయం కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు.. గ్రామ ఐక్యతకు, సంప్రదాయాలకు, ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రం. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికీ గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఆలయ నిర్మాణానికి అవసరమైన సహకారాన్ని అందిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బల్ల సారయ్య, బల్ల సమ్మయ్య, ఎలబోయిన మల్లయ్య, రెడ్డి శంకరయ్య, కల్లెబోయిన రాజయ్య, భూమా శంకర్, రెడ్డి బాబు, ఎలబోయిన బిక్షపతి, ఎలబోయిన కుమారస్వామి, బల్ల రాజు, ఓరుగంటి సురేష్, ఓరుగంటి సాయికుమార్, మేకల రాజు, కలబోయిన రామ్మూర్తి, పోలబోయిన రాజు, పోలబోయిన రవి, భూమచెందు రెడ్డి నాగరాజు, బల్ల సైమన్, దేగల ప్రశాంత్, కలబోయిన రాజేష్, బల్ల కిషన్, ముదిరాజ్ సంఘ సభ్యులు, ఉప సర్పంచ్ కస్తూరోజు రామ్మూర్తి, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు.. రూ.5 వేల జరిమానా

### నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస..

**విజేత, పెద్ద శంకరంపేట్ :** మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోళ్లపల్లి గ్రామానికి చెందిన బేగరి బేత్తయ్య (25) ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. అతని ఆటోలో మోడల్ స్కూల్‌కు వెళ్లే 9వ తరగతి చదువుతున్న మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. 2021 జనవరి 15న పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను లింగంపల్లికి తీసుకెళ్లి అద్దె గదిలో ఉంచాడు. మరుసటి రోజు ఉద్యోగం చూసుకుని వస్తానని చెప్పి వెళ్లిన నిందితుడు తిరిగి రాలేదు. మూడు రోజుల తర్వాత తన తల్లిదండ్రులు మిస్సింగ్ కేసు నమోదు చేశారని తెలుసుకున్న బాలిక ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని వెల్లడించింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి పెద్ద శంకరంపేట్ ఎస్ఐ నరేందర్ పోక్సో కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి ఐఓ అల్లాదుర్గం సీఐ రవి దర్యాప్తు చేపట్టి సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించగా, భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేత బాధిత బాలికకు సాక్ష్యం చెప్పడంలో సహకారం అందించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావళి నిందితుడిపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీవో విటోబా సమన్వయం చేయగా, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ బృందం, భరోసా సిబ్బంది మరియు సంబంధిత పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.




## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### సాక్ష్యాలు మాయం చేసేందుకు శవం దాచిపెట్టిన నేరానికి అదనంగా 7 ఏళ్ల జైలు శిక్ష

### కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన పోలీసు, కోర్టు సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

**విజేత ప్రతినిధి,ఆర్మూర్:** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి జిల్లా కోర్టు జీవిత కారాగార శిక్ష విధించింది. హత్య అనంతరం సాక్ష్యాధారాలు దొరకకుండా శవాన్ని దాచిపెట్టినందుకు అదనంగా 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా కూడా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. కేసు వివరాల ప్రకారం గోవిందపేట గ్రామంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న మిర్యాల పోషవ్వ గోసంగి (50) వద్దకు మామిడిపల్లికి చెందిన షేక్ మహబూబ్ తరచూ వచ్చి వెళ్లేవాడు. 2025 జనవరి 30న ఉదయం మృతురాలి ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్మూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించి, మృతదేహానికి పోస్టుమార్టం చేయించారు. దర్యాప్తులో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నిందితుడు షేక్ మహబూబ్‌ను అరెస్ట్ చేసి జిల్లా కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన జిల్లా జడ్జి శ్రీమతి జి.వి.ఎన్. భారత లక్ష్మి నిందితుడి నేరం రుజువైందని నిర్ధారించారు. దీంతో హత్య నేరానికి జీవిత కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా, అలాగే సాక్ష్యాధారాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో శవాన్ని దాచిపెట్టినందుకు మరో 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, కోర్టులో బలమైన సాక్ష్యాధారాలను సమర్పించడంలో కీలక పాత్ర పోషించిన ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో పి. సత్యనారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాజేశ్వర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ గోవిందు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎం. గంగాధర్, టి. సుభాష్, కె. నారాయణ, హోంగార్డ్ శ్రీనివాస్‌లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

## కిమ్స్ఆధ్వర్యంలో అరిథ్మియా సింపోజియం

## కార్డియాలజీ వైద్యులకు అవగాహన కల్పించిన సదస్సు



**విజేత హైదరాబాద్. :** గుండె స్పందనలో ఏర్పడే అసాధారణ సమస్యలు (అరిథ్మియా ) గుర్తింపు, చికిత్సలో తాజా పరిణామాలపై వైద్యులకు అవగాహన కల్పించే లక్ష్యంతో అరిథ్మియా రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సొసైటీ (ఏఆర్?టీఎస్) ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో శనివారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆసుపత్రిలో ఒకరోజు జాతీయ అరిథ్మియా సింపోజియం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 500 మంది కార్డియాలజిస్టులు, ఫిజీషియన్లు, కార్డియాలజీ ఫెలోలు ఈ సదస్సులో పాల్గొన్నారు. దేశంలోని ప్రముఖ ఎలక్ట్రోఫిజియాలజిస్టులతో పాటు అంతర్జాతీయ నిపుణులు కూడా అధ్యాపక బృందంలో పాల్గొని ప్రసంగించారు. సరైన క్లినికల్ నిర్ణయాలే కీలకం : సింపోజియం కోర్సు డైరెక్టర్, కిమ్స్ హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ ఎలక్ట్రోఫిజియాలజీ అండ్ పేసింగ్ డివిజన్, ఏఆర్ టీఎస్ అధ్యక్షుడు డాక్టర్ బి. హైగ్రీవ్ రావు మాట్లాడుతూ, గుండె స్పందన సంబంధిత వ్యాధుల చికిత్సలో విజయవంతమైన ఫలితాలు సాధించాలంటే కేవలం చికిత్సా విధానాలు మాత్రమే కాకుండా వైద్యులు సరైన సమయంలో సరైన క్లినికల్ నిర్ణయాలు తీసుకోవడం అత్యంత కీలకమన్నారు. రోగి లక్షణాలు, ఆధునిక నిర్ధారణ పరీక్షలు, అంతర్జాతీయ వైద్య మార్గదర్శకాలను సమన్వయం చేస్తూ చికిత్స నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాన్ని పెంపొందించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వైద్య విధానాలపై లోతైన అవగాహన : వాస్తవ జీవితంలో ఎదురైన క్లిష్టమైన కేసులను అనుభవజ్ఞులైన నిపుణులు విశ్లేషించడం ద్వారా పాల్గొన్న వైద్యులు వ్యాధి నిర్ధారణ, శాస్త్రీయ ఆధారాలతో కూడిన చికిత్స, ఒక్కో రోగికి అనుగుణంగా వైద్యం అందించే విధానాలపై లోతైన అవగాహన పొందారని చెప్పారు. ఈ శిక్షణ రోజువారీ వైద్య సేవల్లో మరింత మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హార్ట్ రిథమ్ నిపుణుల సేవలు అందుబాటులోకి : సింపోజియాన్ని ప్రారంభించిన కిమ్స్ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్, చీఫ్ క్రిటికల్ కేర్ విభాగాధిపతి డాక్టర్ సంబిత్ సాహూ మాట్లాడుతూ హార్ట్ రిథమ్ నిపుణుల సేవలు అందుబాటులోకి రావడంతో కార్డియాలజీ రంగంలో రోగులకు అందుతున్న వైద్య సేవల ప్రమాణాలు మరింత మెరుగుపడ్డాయని అన్నారు. యువ వైద్యులు దేశంలోని ప్రముఖ హార్ట్ రిథమ్ నిపుణుల నుంచి నేర్చుకునే ఇటువంటి అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కిమ్స్‌లో డాక్టర్ హైగ్రీవ్ రావు నాయకత్వంలోని అరిథ్మియా విభాగం నిర్వహిస్తున్న పరిశోధనలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని, తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్సా విధానాల అభివృద్ధికి అవి దోహదపడుతున్నాయని డాక్టర్ సంబిత్ సాహూ తెలిపారు. దేశంలోని ప్రముఖ నిపుణుల అనుభవాలను పంచుకునే ఈ సదస్సు వైద్యుల విజ్ఞానాన్ని మరింత విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

## చిలకూర్ బాలాజీ దేవాలయంలోవరుణ జపం







**విజేత హైదరాబాద్ :** తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ జూలై 21, 2026న చిలుకూరు బాలాజీ దేవాలయం ఆధ్వర్యంలో గండిపేట జలాశయంలో అర్చకులు వరుణ జపం నిర్వహించనున్నారు. తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ జూలై 21, 2026 (మంగళవారం) ఉదయం 8.30 గంటల నుండి 11.00 గంటల వరకు చిలుకూరు బాలాజీ దేవాలయం ఆధ్వర్యంలో ఉస్మాన్సాగర్ (గండిపేట) జలాశయంలో వరుణ జపం నిర్వహించబడుతుంది. చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ సి.ఎస్. లక్ష్మీనరసింహన్ నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేదపండితులు నడుములోతు నీటిలో నిలబడి ఈ వైదిక అనుష్ఠానాన్ని నిర్వహిస్తారు.వేదభవనంకు చెందిన డా. వి. శ్రీరామ ఘనపాటి నాయకత్వంలో ఋత్విజులు తైత్తిరీయ సంహితలోని వరుణ జప మంత్రాలను సంప్రదాయబద్ధంగా 108 సార్లు పారాయణం చేస్తారు. శ్రీ చిలుకూరు బాలాజీ అనుగ్రహంతో వరుణదేవుడు, ఇంద్రదేవుడు ప్రసన్నులై సమృద్ధిగా వర్షాలు కురిపించాలని ఈ మహా ప్రార్థన నిర్వహించబడుతోంది. ఈ వరుణ జపం ద్వారా రాష్ట్రంలోని చెరువులు, నదులు, జలాశయాలు నిండిపోవాలని, ఎండిపోతున్న పంటలు పునరుజ్జీవం పొందాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, సమాజ శ్రేయస్సు చేకూరాలని ఆలయ అర్చకులు ప్రార్థించనున్నారు. ఎభక్తులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని లోకక్షేమం కోసం జరిగే ఈ వైదిక ప్రార్థనలో భాగస్వాములు కావాలని చిలుకూరు బాలాజీ దేవాలయం ఆహ్వానిస్తోంది.

## ఒక్క ఊరిలో అయినా వంద శాతం రుణమాఫీ అయిందా? రేవంత్కు కేటీఆర్ సవాల్

**విజేత హైదరాబాద్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (KTR) తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, కానీ పనులు మాత్రం గడప కూడా దాటడం లేదని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ భవన్లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్లో చేరిన సందర్భంగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్లోనే ఉంటానని చెప్పిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట తప్పి కాంగ్రెస్లో చేరారని కేటీఆర్ విమర్శించారు. భవిష్యత్తులో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారంతో పాటు కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో రైతులకు అవసరమైన అన్నీ ఇళ్ల వద్దకే వచ్చేవని గుర్తు చేసిన కేటీఆర్.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని, మోటార్లు కాలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం యూరియా కూడా అందించలేకపోతున్నారని మండిపడ్డారు. "రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారు. కనీసం 30 నుండి 40 శాతమైనా పూర్తి చేశారా?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక్క ఊరిలో అయినా వంద శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపించాలని సీఎం రేవంత్ రెడ్డికి అసెంబ్లీలోనే సవాల్ విసిరానని కేటీఆ స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా 11 సార్లు రైతుబంధు నిధులు వేశామని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చెప్పినవన్నీ అబద్ధాలేనని ప్రజలకు తెలిసిపోతుందనే భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి నీళ్లు వదలడం లేదని కేటీఆర్ ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్లో కుంగిన రెండు పిల్లర్లకు ఇప్పటివరకు మరమ్మతులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దేశంలో ఎల్నినో (El Nino) ప్రభావం వస్తుందని శాస్త్రవేత్తలు ఆరు నెలల ముందే హెచ్చరిస్తే.. ఈ ప్రభుత్వం ఇప్పుడు సమీక్షలు చేస్తోందని మండిపడ్డారు. ఎలాంటి సరైన ప్రణాళిక లేకుండా సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన సాగిస్తున్నారని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.



# సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...**

**కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక...**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విప్...**





**చందుర్తి, విజేత ప్రతినిధి :** సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని 45 మంది లబ్ధిదారులకు 12 లక్షల 59 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందుర్తి మండలం దేవుని తండాకు చెందిన పలువురు బిజెపి, టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఓసీలలోని పేదలకు కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని విప్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.14,600 కోట్లకు పైగా వ్యయం చేస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి 22 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు ఊరట కల్పించామని చెప్పారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని, మొదటి దశలో 3,500 ఇళ్లు, రెండో దశలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, వేములవాడ నియోజకవర్గానికి కూడా అలాంటి పాఠశాల మంజూరై నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు గుర్తుచేశారు. వైద్య రంగంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గతంతో పోలిస్తే రెండింతలకుపైగా ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఎల్ఓసీ ద్వారా పేదలకు నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులతో పాటు కొత్తగా ప్రారంభమవుతున్న టిమ్స్ ఆస్పత్రుల్లోనూ ఉచిత చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో రోడ్లు, వంతెనలు, విద్య, వైద్యం, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని చెప్పారు. రాజన్న ఆలయంతో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి భారీ నిధులు వెచ్చిస్తున్నామని, హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు. వేములవాడ, చందుర్తి, కోరుట్ల రహదారి విస్తరణతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి భారీ నిధులు మంజూరయ్యాయని, చందుర్తి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కూడా మండలానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని విప్ హామీ ఇచ్చారు.

# అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు

**'చలో కలెక్టరేట్' విజయవంతం చేయాలని**

**టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు...**

**ఇల్లంతకుంటలో సభ్యత్వ నమోదు...**

**జిల్లా వ్యాప్తంగా ఐక్యతకు నాంది...**

**జిల్లా అధ్యక్షులు**

**లాయక్ పాషా...**



**ఇల్లంతకుంట, రాజన్న సిరిసిల్ల విజేత ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఉద్యమ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ఆలస్యం కావడంతో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యతే బలమని, సంఘం చేపట్టే ఉద్యమాలకు ప్రతి పాత్రికేయుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పరుశు రాం, జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు కమటాల విజయ్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, సీనియర్ పాత్రికేయుడు మోహన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకవైపు సంఘాన్ని బలోపేతం చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ఇల్లంతకుంటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం, వెంటనే చేపట్టనున్న "చలో కలెక్టరేట్" పిలుపు జిల్లాలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసే చర్యగా భావించవచ్చు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కావాలని జర్నలిస్టుల నుంచి వస్తున్న డిమాండ్‌కు ఈ నిరసన కార్యక్రమం కీలక వేదికగా మారే అవకాశం ఉంది.

# దేవరపల్లి మండలంలో 6606 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి

**వ్యవసాయ అధికారి కే కమల్ రాజ్**



**విజేత. గోపాలపురం :** దేవరపల్లిమండలంలో మొత్తం 9,300 ఎకరాల లక్ష్య విస్తీర్ణానికి గాను ఇప్పటికే 6,606 ఎకరాలలో వరి నాట్లు పూర్తయ్యాయి. అని మండల వ్యవసాయ అధికారి కమల్ రాజ్ తెలియచేశారు. సందర్భంగా రైతులకు పలు సలహాలు. సూచనలు తెలియజేసిన వ్యవసాయ అధికారి వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్‌నినో ప్రభావం వల్ల సెప్టెంబర్ రెండో వారం వరకు సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అందువల్ల రైతులు ఒకే బోరు నీటిపై అధిక విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి (ప్రత్యామ్నాయ) పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖ సూచిస్తోంది. ఆరుతడి పంటలు సాగు చేయదలచిన రైతులకు అవసరమైన విత్తనాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం మరియు సంబంధిత రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం ఎల్ బి జి. మినుము విత్తనాలు, కందుల విత్తనాలు, అలాగే ఎల్ ఆర్ జి 50 కంది రకం విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. పంటల బీమా నమోదు గడువు తేదీలు వరి: ఆగస్టు 15 వరకు ఎకరానికి ప్రీమియం ?570 మినుము: జూలై 31 వరకు ఎకరానికి ప్రీమియం ?300

**అరటి:** జూలై 24 వరకు ఎకరానికి ప్రీమియం ?3,000

కావున రైతులందరూ నిర్ణీత గడువులోపు ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారువిత్తనాలు మరియు పంటల బీమా సంబంధిత మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లేదా సంబంధిత రైతు సేవా కేంద్రం ను సంప్రదించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# గోయెంకా కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్థానిక డి.ఆర్.గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ వివిధ డిగ్రీ కోర్సుల ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా.కోలా శ్రీమన్నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బి.ఎ.లో తెలుగు, ఎకనామిక్స్, హిస్టరీ, బి.ఎస్సీలో గణితం, జువాలజీ, కంప్యూటర్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, అ బీకామ్‌లో జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. తమ విద్యా సంస్థలో అన్ని సబ్జెక్టులకూ పూర్తిస్థాయిలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, గత ఏడాది అన్ని కోర్సుల్లోనూ 95 శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని గుర్తుచేశారు. రానున్న విద్యా సంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో చేరాలనుకునే ఆసక్తి గల విద్యార్థులు ప్రవేశాల కొరకు నేరుగా కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్ ఇక కోరారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత, జవాబుదారీతనమే ప్రాధాన్యం

**ప్రభుత్వ కార్యాలయంలో పి జీ ఆర్ఎస్ లో సిటిజన్ క్యూఆర్ కోడ్ లు ప్రదర్శించాలి.**

**జేసీ వైఖోం నైదియా దేవి.**



**విజేత ,అమలాపురం ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వేదిక లో సిటిజన్ క్యూర్ కోడ్ లు అన్ని శాఖల అధికారులు కార్యాలయంలో ప్రదర్శించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో సేవలు పొందిన అనంతరం క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలను నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. ఈ ఫీడ్‌బ్యాక్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని పేర్కొన్నారు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో సుమారు 230 అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి మాట్లాడుతూ ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు గీటురాయని, సేవల నాణ్యతే సుపరిపాలనకు ప్రమాణమని అన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు పూర్తి జవాబుదారీతనంతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని, అదే సమస్యపై మళ్లీ అర్జీలు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చిన అర్జీలను ప్రత్యేకంగా పరిశీలించి, అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కారం అనంతరం జిల్లా స్థాయి అధికారులు స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదగా, నిబద్ధతతో వ్యవహరిస్తూ ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించేలా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వి సుబ్బారావు, డిఆర్డిఏ డి రాంబాబు, డిప్యూటీ కలెక్టర్ కె. అచ్యుత కుమారి , డి ఎల్ డి వో లు యు.విజయ్ భాస్కర్, విజయం లక్ష్మి, డ్వామా పీడి జి. ఎస్ రామ్ గోపాల్ సమాచార పౌర సంబంధాల అధికారి సి. హెచ్. శ్రీనివాస్ జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తరగతులకు రోజూ హాజరుకావాలి

**ప్రణాళిక ప్రకారం చదవాలి...**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో**

**జిల్లా కలెక్టర్ తనిఖీ...**





**వేములవాడ, రాజన్న సిరిసిల్ల విజేత ప్రతినిధి :** విద్యార్థులు తరగతులకు రోజూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్ లోకి వెళ్లి పరిసరాలు, మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధం చేశారా అని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు అందరూ రోజూ తరగతులకు హాజరు కావాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, గత ప్రశ్న పత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. రోజు తీరిక సమయంలో ఆటలు ఆడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినకముందు తిన్న తర్వాత చేతులు కడుక్కోవాలని తెలిపారుద

# ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదాము

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్...**



**రాజన్న సిరిసిల్ల, విజేత ప్రతినిధి :** వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను ఒడిసిపడుదామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. వీబీజీ రాంజీ, తెలంగాణ పంచాయతీ రాజ్.. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో రూపొందించిన తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నేపథ్యంలో వర్షం నీటిని ఒడిసి పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి జయశ్రీ, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి మార్గదర్శి పంచాంగం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రకృతికి అనుగుణం గా మనిషికి మార్గదర్శనం చేసే దిక్సూచి పంచాంగమని, రాబోయే 25 సంవత్సరాలకు సంబంధించిన పంచాంగాన్ని రచించడం అద్భుతమైన విషయమని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్అన్నారు. స్థానిక మాగంటి కళ్యాణ మండపంలో నిర్వహించిన వాస్తు విద్య విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకులు పల్లావఝుల రామకృష్ణ శర్మ రచించిన ద్విపుష్కర పంచాంగం ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. 25 సంవత్సరా లకు సంబంధించిన పంచాంగాన్ని 25 మంది బాలికలతో ఆవిష్కరింపజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు ఆధ్యాత్మిక విషయాలతో పాటు ప్రకృతి అనుబంధంగా మనిషి జీవించే విధంగా వాస్తు విజ్ఞానాన్ని అందించి సమాజానికి ఎంతగానో మేలు చేస్తున్నారన్నారు. మనం నిత్యం చేపట్టే అనేక శు భకార్యాలకు ముహూర్తా లు శుభకరమైన జీవితానికి నాంది పలుకుతున్నారని అన్నారు. ద్విపుష్కర పంచాంగాన్ని రచించిన పల్లావఝుల రామకృష్ణ శర్మను ఆయన అభినందిం చారు. పంచాంగ కర్త రామకృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రజల దైనందిన జీవితానికి అవసరమైన వాస్తు, పంచాంగం తదితర విషయాలను ఈ గ్రంథంలో పొందుపరిచామన్నారు. ఈ ఆవిష్కరణ మహోత్సవానికి విచ్చేసి, ఆశీర్వదించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు, తెలుగు రాష్ట్రాలలో వివిధ దేవస్థానాలకు, సంస్థలకు చెందిన ప్రముఖ జ్యోతిష, వాస్తు సిద్ధాంతుల కు, ప్రముఖులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశా రు. కార్యక్రమంలో బుద్ధాల రామారా వు,మారం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వేద స్కూల్లో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం





**విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్ ఈరోజు అనగా జూలై 20వ తేదీ సోమవారం అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చదరంగ పోటీలను విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పార్టీలో పాల్గొన్న విద్యార్థులు కే సురేష్ పాల్ ,ఎస్కే సుల్తాన్ షరీఫ్ ,ఎం షణ్ముఖ, షేక్ అబ్దుల్ కరీం షేక్ ఫరూక్ పాల్గొన్నారు ఈ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు ప్రోత్సాహ బహుమతులు అందించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి డేవిడ్ స్నేహల్ విద్యార్థులు అందరిని అభినందిస్తూ చెస్ విద్యార్థుల మేధస్సు పెంచి అత్యున్నతులుగా తీర్చి దిద్దుతుంది అనడంలో ఎలాంటి సందేహము లేదు అలాగే సి ఈ ఓ శామ్యూల్ రాజు విద్యార్థులను ఉద్దేశించి క్రీడా స్ఫూర్తి అనేది విద్యార్థులకు అన్ ఇండియా బాధ్యత తల్లిదండ్రులది అలాగే విద్యాసంస్థలది అనే విషయం మరవరాదు ఈనాడు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వని ఈ రోజుల్లో క్రీడా స్ఫూర్తిని కలిగిస్తున్న ఏకైక సంస్థ లేదా స్కూల్ అనడంలో సందేహం లేదు పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందిస్తూ చదరంగం అనేది మానసిక ఉల్లాసాన్ని పెంచుతుందని తద్వారా ఆలోచించే విధానము మారుతుంది అలాగే నేటి పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే శారీరక ఆరోగ్యమే కాదు మానసిక ఆరోగ్యము అవసరం ఎలాంటి పోటీలు విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని పెంచుతుంది ప్రతి సంవత్సరం జూలై 20వ తేదీన అంతర్జాతీయ చదరంగ దినోత్సవం జరుపుకోవడం పరిపాటి ఈ పోటీలను మూడు రకాలుగా నిర్వహిస్తారు క్లాసికల్ రాపిడ్ బిట్స్ ఈనాడు అంతర్జాతీయ క్రీడాకారుడైన అర్జున్ ఇరిగైసి గుకేష్ దొమ్మరాజు నాడు ఆనంద్ నాడు విశ్వనాథన్ ఆనంద్ కోనేరు హంపి హారిక ద్రోణవల్లి ప్రముఖులు భారతదేశంలో ప్రస్తుతం 98 మందికి పైగా గ్రాండ్ మాస్టర్లు ఉన్నారని మనం తెలుసుకోవాలి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ సి ఈ ఓ శామ్యూల్ రాజ్ అకమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యా దీప్తి పి ఈ టి మనోహర్ గణితశాస్త్ర ఉపాధ్యాయులు భాస్కర్ తదితర ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభంకుటుంబ సభ్యులను పరామర్శించిన బహుజన పార్టీ నేత




**విజేత, అమలాపురం ప్రతినిధి :** కాపు ఉ్యమ నేత మాజీమంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను బహుజన్ సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి పొలమూరి మోహన్ బాబు సోమవరం పరామర్శించారు. కాపులు ఎస్సీలు ఒక్కటైతే రాజ్యాధికారం సాధ్యమవుతుందని రెండు కులాలను కలపడానికి ఎంతో ప్రయత్నం చేసిన ముద్రగడ పద్మనాభం మరణం తీరని లోటని ఆయన అన్నారు. యావత్ కాపు జాతీకే కాదు బడుగు బలహీన వర్గాలు కు ఆయన ఆదర్శనీయుడని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహాన్ని కాపులు వీధిలో ప్రతిష్టించి. అంబేద్కర్ ఆలోచన విధానం దేశానికి రక్ష అని నమ్మిన వ్యక్తి అన్నారు. రాజ్యాధికారమే శూద్ర జాతులకు అందని రాజ్యాధికారం వైపు కాపులు ఎస్సీలు, బడుగు బలహీన వర్గాలు అడుగులు వేయాలని ఎప్పుడు కోరుకునేవారని అలాంటి భావజాలం గల వ్యక్తి మరణం బడుగు బలహీన వర్గాల కాపు జాతికి తీరనిలోటన్నారు. ఏ కాపులు వారునివశించే ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్ప లేకపోయారని ముద్రగడ ఒక జాతీయనాయకుడిని విగ్రహం పెట్టి జాతీయనాయకుడయ్యారన్నారు. కిర్లంపూడి లో ముద్రగడ స్వగృహములో కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నివాళు అర్పించారు.

## రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలి . ఎమ్మెల్యే గిడ్డి



**విజేత, అమలాపురం ప్రతినిధి :** మామిడి కుదురు మండలం, నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం జరిగింది సమావేశంలో పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సమావేశంలో.మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పన, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు--అమ్మకాల వ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై సభ్యులతో సమీక్షించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ సభ్యులు అందరూ మార్కెట్ యార్డు విధివిధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అలాగే, రైతులు పంటలను మార్కెట్ యార్డుకు సులభంగా తీసుకురావడానికి అవసరమైన రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే స్వీకరించామని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెనుమాల లక్ష్మి , డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు ప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్ ల చేతులు మీదుగా 20 వేలు ప్రశంసాపత్రం అందుకున్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు






**విజత రామసముద్రం :** మండలం ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ని ఆదర్శ పాఠశాల 2025-26 విద్యా సంవత్సరం లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన షైనింగ్ స్టార్ కి ఆదర్శ పాఠశాల నుండి పి. వైష్ణవి, ఎం. యశస్విని ఎంపికయ్యారని, వీరిని జిల్లా హెడ్ క్వాటర్ నందు అన్నమయ్య జిల్లా ఇంచార్జి మంత్రి జిల్లా బిసి జనార్ధన రెడ్డి,కలెక్టర్ నిషాంత్ కుమార్ జిల్లా విద్యాదికారి కె. సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా సోమవారం ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం 20 వేలు రూ. బహుమతులుగా అందుకున్నారు,బహుమతులు పొందిన విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, స్కూల్ చైర్మన్ బాలాజీ, కమిటీ మెంబెర్స్ టిడిపి మైనారిటీ నాయకులు వాహిద్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్న బీసీ గురుకులం విద్యార్థినులు




**విజేత గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల రెసిడెన్షియల్ స్కూలుకు చెందిన పదో తరగతి టాపర్లు పల్లికొండ వినీల జాస్మిన్. వై. లీలా భవానీలు తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్. సంయుక్త కలెక్టర్ ఆర్ సి మీనా. జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు చేతులు మీదుగా రాజమహేంద్రవరం రిజర్వ్ పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అభినందన కార్యక్రమంలో 20000 చెక్కు . మెడల్. ప్రశంస పత్రాన్ని అందుకున్నారు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పదో తరగతిలో టాపర్లుగా నిలిచి ప్రస్తుతం నూజివీడు ట్రిబుల్ ఐటీ లో విద్యను అభ్యసిస్తున్నారు. వీరిది సామాన్య కుటుంబం కావడం విశేషం. ఈ అవార్డులు దక్కించుకున్న విద్యార్థులను గోపాలపురం మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజకుమారి. అధ్యాపకులు. సిబ్బంది. అభినందించారు.

# జివో నెంబర్ 396 తో ప్రజల ఆస్తులకు రక్షణ కరువు

### దస్తావేజు లేఖరుల కుటుంబాలు రోడ్డున పడటం ఖాయం

### తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలి

### మంగళగిరిలో పెన్డౌన్ నిర్వహించి ఆందోళన చేపట్టిన దస్తావేజు లేఖరులు





**విజేత మంగళగిరి ప్రతినిధి :** భూముల రిజిస్ట్రేషన్ , ప్రక్రియలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన , జీవో నెంబర్ 396 వెంటనే రద్దు చేయాలని మంగళగిరి దస్తావేజు లేఖరుల సంఘం డిమాండ్ చేసింది . స్లాట్ విధానాలు, ప్రైవేటు భాగస్వామ్యాల నిర్ణయాలకు నిరసనగా , మంగళగిరి దస్తావేజు లేఖరులు సోమవారం పెన్ డౌన్ నిర్వహించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం పిలుపుమేరకు జులై 20 నుంచి 31వ తేదీ వరకు నిరవధిక పెన్ డౌన్ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు . జీవో 396 ను వెంటనే రద్దు చేయాలని , డాక్యుమెంట్ రైటర్లు , డిటిపి ఆపరేటర్లు , స్టాంపు వెండర్లు నిరసన ద్వారా డిమాండ్ చేశారు . నిరసన ఈనెల 31వ తేదీ వరకు 12 రోజులపాటు నిరవధికంగా విధుల బహిష్కరణ చేస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు . భూములు , స్థలాల రిజిస్ట్రేషన్ ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి మార్చడం వలన , తమ ఉపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ద్వారా వేలాది మంది స్టాంపు వెండర్లు , కంప్యూటర్ ఆపరేటర్లు , సహాయకుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వాపోయారు . రాష్ట్రవ్యాప్తంగా వున్న దస్తావేజు లేఖరుల సంఘాలు , సంగటితమై ఈ సమ్మెను ఉధృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు . సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి . ప్రజలకు కలుగుతున్న ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు. కక్షిదారుల సొంత వ్యవహారమైన , దస్తావేజుల తయారీ విధానము , రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ , ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించవలసిందిగా సందర్భముగా వారు కోరారు. ప్రభుత్వం అనుసరించనున్న నూతన విధానాల వలన ప్రజలకు సైతం ఇబ్బందులు తప్పవని, ప్రజల ఆస్తులకు భద్రత ఉండదని తెలిపారు. ప్రభుత్వం వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు జి శివయ్య, సెక్రటరీ పుల్లా కృష్ణ, కోశాధికారి వెంకటరెడ్డి,కుక్కమళ్ళ జయరాజు, మక్కిన సుధీర్, రంగిశెట్టి శ్రావణ్, పగిడి దాసు తదితరులు పాల్గొన్నారు.

# టిబిఆర్ సైనిక్ స్కూల్ విద్యార్థినులకు అవార్డులు




**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశం తో భీమవరంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ -2026" అవార్డుల ప్రదానో త్సవంలో టిబిఆర్ సైనిక్ స్కూల్ విద్యార్థినులు విశిష్ట ప్రతిభ కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు. ఈ వేడుకలో అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన ఉషా శ్రీ అయితం (594/600), దివ్యాంజలి కొమ్మిరెడ్డి (593/600), భవ్య శ్రీ పొలొతు (588/600) లను ఘనంగా సత్కరించారు. విద్యార్థినుల అసాధారణ ప్రదర్శన టిబిఆర్ సైనిక్ స్కూల్ విద్యా ప్రమాణాలను మరోసారి చాటిచెప్పింది. విద్య, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, నైతిక విలువల పెంపొందింపుతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని ఈ పురస్కారాలు నిరూపించా యి. కార్యక్రమంలో ప్రత్యేకం గా పాల్గొన్న టిబిఆర్ సైనిక్ స్కూల్ ఛైర్మన్ డా. టి. భోగేశ్వరరావు, హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీ కళ్యాణి అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ సందర్భంగా భోగేశ్వర రావు మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాల విద్యా ప్రమాణాలకు, ఉపాధ్యాయు ల అంకితభావానికి, తల్లి దండ్రుల సహకారానికి నిదర్శనమని, దేశసేవా భావన కలిగిన భావి పౌరులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీ కళ్యాణి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యా యని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ ఘన విజయంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొనగా, అవార్డులు అందుకున్న విద్యార్థినులను ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు అభినందించారు.

## ప్రభుత్వ 'షైనింగ్ స్టార్' అవార్డులతో మెరిసిన ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు




**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి, :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 2025-26 విద్యా సంవత్సర పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక 'షైనింగ్ స్టార్ అవార్డులు' శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులను వరించాయి.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు పెచ్చెట్టి దేవి శ్రీ,బాతు ప్రసన్నకుమార్ ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.సోమవారం కాకినాడ టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా వారికి బంగారు పతకం,ప్రశంసా పత్రం,రూ.20 వేల నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసం శేషారావు మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల,ఉపాధ్యాయుల అంకితభావం,తల్లిదండ్రుల సహకార ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు.భవిష్యత్తులోనూ నాణ్యమైన విద్యను అందిస్తూ మరింత మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ ప్రతిభ విద్యాలయ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

## ప్రతి పంటకు సాగునీరు అందించాలి

### అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి సాగునీటి పరిస్థితిని పర్యవేక్షించాలి,



**విజేత, అమలాపురం ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, జిల్లాలోని ప్రతి పంటకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లాలో సాగునీటి పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ప్రతిరోజూ రెండు మండలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సాగునీటి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అలాగే తహసీల్దార్లు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల మండల స్థాయి అధికారులు ప్రతిరోజూ మూడు గ్రామాలను సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వచ్చే రెండు, మూడు రోజుల్లో పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన పంట కాలువల వెంబడి పూడికతీత పనులను వేగవంతం చేయాలని, బ్రిడ్జిల వద్ద పూడికపోయిన బంకమట్టిని తొలగించేలా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే పంట కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క (వాటర్ హైసింథ్), తూము, కలుపు మొక్కలు తదితర అడ్డంకులను వెంటనే తొలగించి నీటి ప్రవాహం చివరి ఆయకట్టు వరకు నిరంతరాయంగా చేరేలా ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి అధికారులు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ




**విజేత సత్తెనపల్లి :** సత్తెనపల్లి, జూలై 20: నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సత్తెనపల్లిలో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీ ఎస్. రేణుకయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన విద్యార్థి క్యాబినెట్‌కు బ్యాడ్జీలు ప్రదానం చేసి, నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు మరియు ఇతర విద్యార్థి నాయకులు పదవీ ప్రమాణం చేసి, పాఠశాల అభివృద్ధి, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఏజీఎం శ్రీ జానకి రామిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ వై. రామకృష్ణ, అకాడెమిక్ డీన్ విద్యార్థి నాయకులను అభినందించి, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ స్కిల్స్ టీమ్, ఎల్ఎస్‌టీ (గూ), ఆర్ఎస్‌టీ (s) ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉపాధ్యాయుడు, సిబ్బంది, విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీ వై. రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జైలు జీవితం మీలో మార్పును తీసుకురావాలి






**విజేత,భీమవరం;** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీమతి చీ. శ్రీలక్ష్మి సోమవారం భీమవరం ప్రత్యేక ఉపకారాగారాన్ని సందర్శించి ముద్దాయిలతో మాట్లాడారు. ఏదో ఒక నేరంలో శిక్షపడ్డ ముద్దాయిలు, నేరారోపణలో జైలులో వున్న ముద్దాయిలు మారిన మనిషిగా బయటకు రావాలని, ఇంకెప్పుడు ఎటువంటి నేరాల జోలికి పోకుండా సంఘంలో గౌరవ మర్యాదలతో, కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ సుఖంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు. జైలులో వున్న ముద్దాయిల కుటుంబానికి సమాజంలో విలువ ఉండదనీ, ముద్దాయిల చేసిన నేరం వల్ల వారి కుటుంబ సభ్యులు అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అదే విధంగా ప్యానల్ న్యాయవాదులు, జైలు ఉచిత న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్లు, సంస్థ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, న్యాయ సేవా సంస్థ లో ఉచిత న్యాయ సహాయం అందించేటప్పుడు చాలా బాధ్యతగా ఉండాలని, ప్రైవేటు కేసుకన్నా మరింత అప్రమత్తంగా ఉండాలని, న్యాయ అవగాహనా సదస్సులో చట్టాల గురించి మాట్లాడేటప్పుడు ప్రజలకు అర్థమయ్యేలా సరళ భాషలో చెప్పాలని, నల్సా టోల్ ఫ్రీ నంబర్ 15100, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో జైలు సూపరింటెండెంట్ ఐ. వెంకటగిరి, ప్యానల్ న్యాయవాదులు వెంకటరమణ, సూర్యనారాయణ, నాగబాబు, భాగ్యశ్రీ, శ్రీలక్ష్మి, సురేష్ కుమార్, మహిమా జ్యోతి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక





# గొల్లపల్లె గ్రామంలో ఇళ్లకు దారి చూపాలని తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ కు వినతి పత్రం



**విజత రామసముద్రం :** మండలం మూగవాడి గ్రామ పంచాయతీ ఎం. గొల్లపల్లె గ్రామంలోని పెద్దబండ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 25 కుటుంబాలు దారి సమస్యతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అదే గ్రామానికి చెందిన బాబు, రఫీ వెళ్లే దారిని కబ్జా చేయడంతో తమ ఇళ్లకు రాక పోకలు నిలిచిపోయాయని భాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సోమవారం తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ ను 25 కుటుంబ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆక్రమణను తొలగించి తమకు శాశ్వతంగా దారి కల్పించాలని కోరారు, వీరితో తాహిసీల్దార్ మాట్లాడుతూ త్వరలో గొల్లపర్యటించి స్థలప్రదేశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకొని అసమస్యను పరిస్కారం చేస్తానని అన్నారు, ఈ సమావేశంలో తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రమణీయంగా శ్రీ రాఘవేంద్రుడి బంగారు పల్లకి ఉత్సవం

### భక్తులతో కిక్కిరిసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం




**విజేత : మంత్రాలయం :** పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం శ్రీ మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలిలో సోమవారం బంగారు పల్లకి సేవ అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ మఠం దివాన్ సుజయీంద్ర ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి, సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్, రాఘవేంద్ర ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకిలో ఉంచి ఊరేగించారు. భజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ, “నమో రాఘవేంద్ర” నామస్మరణతో అశేష భక్తజనవాహిని మధ్య శ్రీ మఠం ప్రాంగణంలో పల్లకి సేవ రమణీయంగా సాగింది. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు, గోత్ర నామాలపై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవలో పాల్గొన్న భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజీ సేవ చేసిన భక్తులను ఆశీర్వదించి శేష వస్త్రం, పుష్పం, ఫలం, మంత్రాక్షతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐ.పి. నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి, శ్రీ మఠం పీఆర్వో పురాణిక్ అనంత, సెక్యూరిటీ ఇంచార్జ్ రమేష్ స్వామి మరియు సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ర్యాంక్ సాధించిన గింజాల మేఘ సందేశ్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారం

### మచిలీపట్నంలో ప్రతిభ పురస్కారాల ప్రధానం కార్యక్రమంలో

### ఉత్తమ విద్యార్థి మేఘ సందేశ్‌కు ప్రతిభాపురస్కారం అందజేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ





Government of Andhra Pradesh
Department of School Education
SHINING STARS AWARDS -2026
20th July 2026
Certificate of Merit
This award is presented to
GINJALA MEGHA SANDESH
CHAITANYA HIGH SCHOOL, PUNADIPADU, KANKIPADU MANDAL
KRISHNA DISTRICT
for excellence in S.S.C. Public Examinations held in March 2026
District Education Officer (DEO) KRISHNA DISTRICT
Collector and District Magistrate KRISHNA DISTRICT

**విజేత,నక్కపల్లి,పాయకరావు పేట :** పదవ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలానికి చెందిన ఉత్తమ విద్యార్థి గింజాల మేఘ సందేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారం అందజేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో సోమవారం నిర్వహించిన షైన్ విద్యార్థుల ప్రతిభ పురస్కార ప్రధానశీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థి మేఘ సందేశ్ కు మెరిట్ సర్టిఫికేట్,గోల్డ్ మెడల్ సహా రూ.20 వేల నగదు బహుమతి అందజేశారు. 2025- 26 విద్యా సంవత్సరంలో విజయవాడలో గల శ్రీ చైతన్య విద్యా సంస్థలో 10వ తరగతి అభ్యసించిన విద్యార్థి గింజాల మేఘ సందేశ్ తన ప్రతిభ పాఠవాలతో అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించినందున రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఉత్తమ విద్యార్థి గింజాల మేఘ సందేశ్ ను అభినందించారు. ఉత్తమ విద్యార్థి మేఘసందేశ్ విజయానికి కృషిచేసిన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు గింజాల వెంకట రమణ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,ప్రజా ప్రతినిధులు పలువురు ఉత్తమ విద్యార్థి మేఘసందేశ్ నా అభినందించారు.

# మండలంలో జోరుగా మట్టి, గుప్త నిధులు తవ్వకాలు

### ఆందోళనలో స్థానికులు





**విజేత,బెల్లంకొండ :** బెల్లంకొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో మట్టి, గ్రావెల్ మరియు కొండల (గుట్టల) తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నట్లు స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వ్యక్తమవు తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా భారీ జేసీబీలు, టిప్పర్ల సహాయంతో గుట్టలను పిండి చేస్తూ, విలువైన ఖనిజ సంపదను తరలిస్తున్నట్లు సమాచారం.

# విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలి

### 127 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందజేత ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి...






**విజేత,భీమవరం ;** విద్యార్థులు విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో సోమవారం “షైనింగ్ స్టార్స్--2026” అవార్డులను అందించారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వ్యక్తి, కుటుంబం, సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారమని, ఆస్తుల కంటే విద్యే శాశ్వత సంపద అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానా లకు చేరుకోవాలని, సమాజానికి ఉపయోగ పడే స్థాయికి ఎదగాలని అన్నారు.జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. విజయంతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణమాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. జిల్లాలో 127 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు, రూ.20 వేల నగదు ప్రోత్సాహ కాన్ని అందు కోవడం అభినందనీయ మన్నారు.డీఈవో ఇ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 85.59 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన 127మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు, ప్రశంసా పత్రాలు, ఒక్కొక్కరికి రూ 20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు జనసేన నాయకులు



### ఆర్థిక సహాయం





**విజేత.గోపాలపురం :** ఇటీవల.దేవరపల్లి మండలం ఎర్నగూడెం హైవేలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో దేవరపల్లి గ్రామానికి చెందిన కుక్కల శ్రీను, కడలి రాజేంద్ర అనే ఇద్దరు యువకులు సంఘటన ప్రాంతంలో మృతి చెందారు వారి కుటుంబాలకి రెండు రోజుల క్రితం దేవరపల్లి గ్రామ జనసేన పార్టీ నాయకులు మాధవరపు వెంకటేశ్వరరావు ఒక్కొక్క కుటుంబానికి 10,000 చొప్పున అందజేశారు. అదేవిధంగా దుగ్గిన లీల కృష్ణ గంగాధర్ నాయుడు ఒక్కో కుటుంబానికి రెండు బియ్యం బస్తాలు ఇవ్వడం అందజేశారు. సోమవారం జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు చెరో 10,000 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కొండపల్లి రమేష్, ఉపాధ్యక్షులు కొడమంచిలి శ్రీనివాసరావు, మాధవరపు వెంకటేశ్వరరావు, దుగ్గిన లీలా కృష్ణ గంగాధర్ నాయుడు,నాయకులు తంగెళ్ల గంగాధర్, జోగి నాగరాజు, ఆకుల నాని, ఖాజు, ఉప్పాల అయ్యప్ప, ఆకుల మణికంఠ, కడలి శివ, అడబాల మణికంఠ, పోలుమాటి నాని తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల ఉంటే ఏ లక్ష్యానైనా సాధించవచ్చునని జిల్లా విద్యార్థులు నిరూపించారు. .జి మమ్మీ










### షైనింగ్ స్టార్స్, ప్రతిభ అవార్డులతో 166 మంది విద్యార్థులకు సత్కారం,

**విజేత, అమలాపురం :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం అమలాపురంలోని సత్యనారాయణ గార్డెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జరిగిన షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుల ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. మమ్మీ పాల్గొని ఆమె మాట్లాడుతూ. ముందుగా, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని కోనసీమ జిల్లా విద్యార్థులు నిరూపించారని అన్నారు, రాష్ట్ర స్థాయిలో జిల్లా వరుసగా రెండో స్థానంలో నిలవడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ఇప్పటి నుంచే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి, విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను కూడా సమర్థవంతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ విద్యా వ్యవస్థలో నాణ్యత పెంపునకు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, విద్యాశాఖ అధికారులకు తగిన సూచనలు అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థుల తరపున కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో కోనసీమ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా విద్యాశాఖ విశేష కృషి చేస్తుందని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. వారికి విద్యాబుద్ధులు నేర్పి విజయపథంలో నడిపించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 136 మంది పదో తరగతి షైనింగ్ స్టార్స్‌లో 47 మంది ఓసీ, 47 మంది బీసీ, 21 మంది ఎస్సీ, 18 మంది ఎస్టీ, 3 మంది సీడబ్ల్యూఎస్ఎన్ విభాగానికి చెందినవారు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన 30 మంది విద్యార్థులను కూడా షైనింగ్ స్టార్స్‌గా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వీరందరికీ మెడల్, ప్రశంసాపత్రం, రూ.20 వేల నగదు ప్రోత్సాహకంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. 2025--26 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్ర స్థాయిలో వరుసగా రెండో స్థానంలో నిలవడంతో పాటు, బాలికల ఉత్తీర్ణత శాతంలో రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించిందని తెలిపారు. అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోని 87 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. కార్యక్రమం అనంతరం షైనింగ్ స్టార్స్‌గా ఎంపికైన విద్యార్థులకు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. మమ్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెడల్స్, రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు డాక్టర్ మానస, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి. హనుమంతరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రశేఖర్ బాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ం

# కనీస వేతనాల అమలుకై జూలై 30న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



**విజేత: మంత్రాలయం :** కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ జూలై 30న జరిగే కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు. మండల అధ్యక్షులు జయరాజ్ అధ్యక్షతన జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి నెలకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, గత 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాలు సవరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు వెంటనే సమావేశమై కనీస వేతనాలు నిర్ణయించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, మున్సిపల్ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, . (ఎన్ హెచ్ ఎం), 108, 104, 102, 181, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు, హౌసింగ్ తదితర శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు. జూలై 31న అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలపై కూడా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన ఉంటుందని తెలిపారు. స్కీం వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆంధ్రయ, ప్రసంగి, ప్రకాశం, ఇజ్రాయిల్, రాజేష్, భీమేష్, నరసింహ, ఎస్.కే.ఎల్ తదితరులు పాల్గొన్నారు...

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com